
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..





http://Epepar.telanganaveena.com | మంగళవారం మే 20 2025 | సంపుటి:2 సంచి 231 | హైదరాబాద్ | పేజీలు:8 | రూ.3/-



# భారత్ ధర్మశాల కాదు

- తక్షణమే భారతదేశాన్ని వీడండి
- శ్రీలంక శరణార్ధి అభ్యర్ధనను తోసిపుచ్చిన సుప్రీం

తెలంగాణవీణ,న్యూఢిల్లీ,
ప్రపంచంలోని అందరికీ ఉచితంగా ఆశ్రయం ఇవ్వడానికి భారతదేశం ధర్మశాల కాదని సుప్రీంకోర్టు సోమవారం నాడు కీలక వ్యాఖ్యలు చేసింది. శరణార్ధిగా తనకు ఇండియాలో ఆశ్రయం ఇవ్వాలని శ్రీలంక జాతీయుడు -మిగతా 2 లో



## తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు

- ఉపరితల ఆవర్తన ప్రభావం

తెలంగాణవీణ,హైదరాబాద్,
మరో నాలుగు రోజులపాటు తెలంగాణలో వర్షాలు కురియనున్నాయి.
బంగాళాఖాతంలో ఏర్పాడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరో నాలుగు రోజులపాటు- తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సోమ, -మిగతా 2 లో



# నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి

### నల్లమల డిక్లరేషన్ ఆవిష్కరణ

- గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు
- రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు
- ఇందిర సౌర గిరిజల వికాసం' పథకం ప్రారంభం
- నల్లమలను ఆదర్శంగా నిలుపుతానన్న సిఎం రేవంత్

తెలంగాణవీణ,అమ్రాబాద్,
నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తున్నామని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరిజల వికాసం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ' -మిగతా 2 లో






## రాష్ట్రంలో 77 మంది ఐపీఎస్‌ల బదిలీ

- డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ

తెలంగాణవీణ,హైదరాబాద్,
రాష్ట్రంలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 77 మంది డీఎస్పీలు, ఏసీపీలను బదిలీ చేశారు. అలాగే మరికొంతమందికి పోస్టింగ్‌లు ఇచ్చారు. ఈ మేరకు సోమవారం నాడు డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు.జగిత్యాల ఎస్డీపీవోగా ఎన్.వెంకటస్వామి, ఇంటెలిజెన్స్ డీఎస్పీగా డి.రఘుచందర్, బాలానగర్ ఏసీపీగా పి.నరేశ్ రెడ్డి, శంషాబాద్ ఏసీపీగా వి.శ్రీకాంత్ గౌడ్, మాదాపూర్ ఏసీపీగా సీహెచ్ శ్రీధర్, చిక్కడపల్లి ఏసీపీగా సీహెచ్. -మిగతా 2 లో



## దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు..

- కేరళ, మహారాష్ట్రలో అత్యధికం


తెలంగాణవీణ,న్యూఢిల్లీ,
దేశంలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ అధికార గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో 257 కేసులు నమోదయ్యాయి. మే 12 నుంచి వారం రోజుల్లో 164 కొత్త కేసులు రికార్డ్ అయ్యాయి. అయితే దేశంలో కోవిడ్-19 పరిస్థితి అదుపులోనే ఉందని కేంద్ర ప్రభుత్వ అధికారులు తెలిపారు. హాంకాంగ్, సింగపూర్‌లో కరోనా కేసులు పెరుగడం భారత్‌పై ప్రభావం చూపుతున్నదని చెప్పారు.కాగా, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడులో అత్యధిక కరోనా కేసులు వెలుగుచూశాయి. -మిగతా 2 లో



## ప్రజల ప్రాణాలపై కూడా దృష్టి పెట్టరా

- ప్రమాదస్థలిని ఎందుకు సందర్శించలేదు
- సిఎం రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు

తెలంగాణవీణ,హైదరాబాద్,
అందాల పోటీలకే కాదు సామాన్య ప్రజలకు కడా రక్షణ కల్పించాలని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ ఫైరయ్యారు. అందాల పోటీల మీద పెట్టే ఖర్చు.. ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా పెట్టాలని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. పాతబస్తీలో ఆదివారం -మిగతా 2 లో



## అఫ్ఘానిస్థాన్‌ను వణికించిన భూకంపం..

- చైనా, మయన్మార్, టిబెట్‌లోనూ

తెలంగాణవీణ,అఫ్ఘానిస్థాన్
తాలిబన్ పాలిత దేశం అఫ్ఘానిస్థాన్ లో భూకంపం సంభవించింది. సోమవారం ఉదయం భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.2గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 140 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. అయితే, ఈ ప్రకంపనల ధాటికి ప్రాణ, ఆస్తి నష్టంకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. కాగా, గత నాలుగు రోజుల్లో -మిగతా 2 లో

# నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం

- గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేది
- వెయ్యికోట్లతో రాజీవ్ యువవికాస్ ప్రారంభం
- డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క



తెలంగాణవీణ,అమ్రాబాద్,
భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో డిప్యూటీ- సీఎం ప్రసంగించారు. నల్లమల డిక్లరేషన్ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..సంక్షేమం కోసం తెచ్చిన గొప్ప కార్యక్రమం ఇదని, అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలని చెప్పారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, భూములే కాదు వాటిని చదును చేసేందుకు నిధులు ఇస్తున్నామని -మిగతా 2 లో



## డిక్లరేషన్లు కాదు.. డెడికేషన్ కావాలి

- గతంలో ప్రకటించిన డిక్లరేషన్లు ఏమయ్యాయి
- కాంగ్రెస్ నల్లమల డిక్లరేషన్‌పై హరీష్ విమర్శలు

తెలంగాణవీణ, హైదరాబాద్,
ఆర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే తప్ప.. అమలు చేసే డెడికేషన్ మాత్రం అస్సలు లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అమలు చేస్తామన్న రైతు డిక్లరేషన్ ఆగమైపోయింది.. బీరాలు పలికిన బీసీ డిక్లరేషన్ దిక్కు లేకుండా పోయిందని.. ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ తెరమీదకు తీసుకొచ్చారని మండిపడ్డారు. పైన పటారం లోన లొటారం డిక్లరేషన్ల పేరిట దంబాచారమని సెటైర్ వేశారు. తాను నల్లమల బిడ్డనని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. -మిగతా 2 లో

# భారత్ ధర్మశాల కాదు

(మొదటి పేజీ తరువాయి)

ఒకరు చేసిన అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలంతో సంబంధాలున్నాయనే అనుమానంతో 2015లో పిటిషనర్‌ను అరెస్టు చేశారు. తనను శరణార్థిగా పరిగణించాలని కోరుతూ అతను వేసిన తాజా పిటిషన్‌పై న్యాయ మూర్తులు దీపాంకర్ దత్తా, జస్టిస్ కె.వినోద్ చంద్రతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. శ్రీలంక జాతీయుడికి 2018లో విచారణ కోర్టు చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద పదేళ్ల జైలు శిక్ష విధించింది. 2022లో మద్రాసు హైకోర్టు అతని జైలుశిక్షను ఏడేళ్లకు తగ్గించింది. శిక్ష పూర్తికాగానే దేశం విడిచి వెళ్లాలని, దేశం విడిచివెళ్లడానికి ముందు శరణార్థి శిబిరంలో ఉండాలని ఆదేశించింది. కాగా, సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా పిటిషనర్ తన వాదన వినిపించారు. వీసాతో తాను ఇండియా వచ్చానని, తన ప్రాణాలకు స్వదేశంలో ముప్పు ఉందని కోర్టుకు విన్నవించారు. తన భార్య, పిల్లలు ఇండియాలో



స్థిరపడ్డారని, ఇప్పటికి తాను మూడేళ్లుగా నిర్బంధంలో ఉన్నానని, డిపోర్టేషన్ ప్రక్రియ మొదలు కాలేదని చెప్పారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు ఆశ్రయం కల్పించేందుకు భారత్ ఉచిత సత్రం కాదని సుప్రీం కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. తాను చట్టబద్ధమైన వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తన ప్రాణాలకు ముప్పు ఉందని శ్రీలంక వాసి పేర్కొన్నాడు. అంతేగాక, తన భార్యాపిల్లలు ఈ దేశంలోనే సెటిల్ అయ్యారని తెలిపాడు. తనకు ఇక్కడే ఆశ్రయం కల్పించాలని కోరాడు. దీనికి జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్ ధర్మాసనం స్పందిస్తూ పిటిషనర్‌పై అసహనం వ్యక్తం చేసింది. ప్రపంచం నలుమూలల నుండి వచ్చే శరణార్థులకు భారతదేశం ఆశ్రయం ఇవ్వాలా? ఇప్పటికే మా దేశంలో 140 కోట్ల మంది జనాభా ఉంది. అన్ని దేశాల నుంచి వచ్చే వారిని ఆదరించేందుకు భారత్ ధర్మశాల కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇక్కడ సెటిల్ అయ్యేందుకు మీకేం హక్కు ఉందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది స్పందిస్తూ.. శ్రీలంకలో అతడి ప్రాణాలకు ముప్పు ఉందని తెలిపారు. అలాగైతే మరో దేశానికి వెళ్లండని సుప్రీం కోర్టు సూచించింది.

# నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి

(మొదటి పేజీ తరువాయి)

నల్లమల డిక్లరేషన్'ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. అనంతరం నల్లమల ప్రాంతం గురించి సీఎం ప్రసంగించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారని నాటి రోజులను సీఎం గుర్తు చేశారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తామని శుభవార్త చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తామని అన్నారు. దిగ్గజ కంపెనీలతో పోటీపడేలా శిల్పారామం దగ్గర మహిళలకు స్టాళ్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి భోజనం చేసి వచ్చానని గుర్తు చేశారు. నేడు ప్రతి పేదవాడి ఇంటికీ సన్న బియ్యం అందుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రైతుల కోసం రూ.60వేల కోట్లు- ఖర్చు చేశామని సీఎం వెల్లడించారు. గతంలో వరి వేస్తే ఉరే అని ఆనాడు అన్నారు.. ఆ దొర మాత్రం వందల ఎకరాల్లో వరి వేసుకున్నారు.. మీరు వరి పండిస్తే బోనస్ ఇస్తామని మేము చెప్తున్నాం.. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం.. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే ఎవరూ తినేవారు కాదు.. రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకున్నాం. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో మనమే నంబర్ వన్ అని కేంద్రం చెప్పింది.. శాంతి భద్రతల్లో కూడా మనమే నంబర్ వన్‌లోనే ఉన్నాం.. రాష్ట్ర ఆదాయంలో కూడా తెలంగాణ నంబర్ వన్ అని కేంద్రమే చెప్పింది.. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం రూ.60 వేల కోట్లు- ఖర్చు చేశాం అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే నా గుండె ఉప్పొంగిపోతోంది. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని గర్వంగా చెప్పుకొంటా. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఈ ప్రాంతం రుణం తీర్చుకుంటున్నా. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టాలన్నా పాలమూరు వాసులను పిలిచేవారు. ఇక్కడి ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా నిలిచాయి. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తాం. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తాం. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తాం అన్నారు. పహల్గాం ఘటన తర్వాత ప్రధాని అంటే ఇందిరాగాంధీలా ఉండాలనే చర్చ వచ్చింది. ఆమె గతంలో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేశారు. 50 ఏళ్ల తర్వాత ఇందిరాగాంధీ పేరు చెప్పుకొంటున్నాం. దేశానికి స్వేచ్ఛనిచ్చిందే కాంగ్రెస్. అందరికీ భూములు ఇచ్చి ఆత్మగౌరవం నింపాలన్నది మా పార్టీ నినాదం. ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ ఉంటుందని రేవంత్ అన్నారు. అనంతరం సతీమణితో సహా సీఎం రేవంత్‌రెడ్డి కొండారెడ్డిపల్లె శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ సీఎం దంపతులు, మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభాపతి గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం

(మొదటి పేజీ తరువాయి)

తెలియజేశారు. కాంగ్రెస్ ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేస్తోందని, నిత్యం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనే ఈ కార్యక్రమం తెచ్చామని, తమపై చేసే అనవసర విమర్శలను కుట్రలుగానే చూస్తామని అన్నారు. సంపద సృష్టిస్తాం.. సృష్టించిన సంపద పేదలకు పంచుతాం..ఇదే తమ నినాదమని భట్టి చెప్పారు. రూ.వెయ్యి కోట్లతో రాజీవ్ యువ వికాసం ప్రారంభి స్తున్నామని, జూన్ 2 న రాజీవ్ యువ వికాసం పత్రాలు కూడా ఇస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ గడ్డపై దశాబ్దాలుగా ఉన్న దున్నేవాడిదే భూమి నినాదాన్ని ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం వంటి పథకాల ద్వారా చట్టాలుగా అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క మల్లు అన్నారు.తెలంగాణ గడ్డపై ఉన్న నినాదాలు చట్టాలుగా మారాలంటే మరో 20 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నారు. నల్లమల డిక్లరేషన్‌ను తూచా తప్పక పాటించి నాలుగు సంవత్సరాల్లో ఈ రాష్ట్ర గిరిజనులకు ఫలితాలు అందిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రారంభం భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు.. దేశంలోనే గర్వించదగిన గొప్ప కార్యక్రమమని కొనియాడారు. గత ప్రభుత్వంలో గిరిజనులు పంట పండించుకోవడానికి వెళితే మహిళలని చూడకుండా చెట్టు-కు కట్టేసి కొట్టారని.. పురుషులపై పోలీసు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. రాష్ట్రం అభివృద్ధి చెంద వద్దని, ఫలితాలు ప్రజలకు అందవద్దని నిత్యం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వంపై ఒక మాట అన్న, కుట్ర చేసిన అది రాష్ట్ర ప్రజలపై కుట్రగానే భావిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. జూన్ 2న గిరిజన యువతకు రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకం ద్వారా 1000 కోట్లు మంజూరు చేయబోతు న్నామని తీపి కబురు చెప్పారు. ఇది పేదల ప్రభుత్వం మన ప్రభుత్వం గుండెల్లో పెట్టు-కొని కాపాడుకోండని పిలుపునిచ్చారు.. ఇందిరా జల వికాసం ఆరంభం మాత్రమే కాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్ క్యాబినెట్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని నల్లమల్ల సాక్షిగా మాట ఇచ్చారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా ఓ ఉమ్మడి కుటుంబాన్ని, అద్భుతమైన సమాజాన్ని నిర్మించ బోతున్నామని తెలిపారు.

## డిక్లరేషన్లు కాదు.. డెడికేషన్ కావాలి

(మొదటి పేజీ తరువాయి)

తనను కలుసుకోవడానికి వచ్చిన అమాయక చెంచు బిడ్డలను అరెస్టు చేసి తన నిరంకుశ నైజాన్ని మరోసారి బయటపెట్టు-కున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్బంధించి నల్లమల డిక్లరేషన్ ప్రకటించడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ఎప్పటిలాగే రేవంత్ ప్రసంగంలో తెచ్చి పెట్టు-కున్న ఆవేశం తప్ప, కం-టె-ంట్ లేదు, కాం-టె-క్స్ట్ లేదని అన్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప, అక్కరకు వచ్చే ముచ్చట లేదని విమర్శించారు. అలవా-టైన ఊకదంపుడు ప్రసంగాన్నే అదే పనిగా దంచాడని అన్నారు. తమ పరిపాలన ప్రయోజానలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని డబ్బా కొట్టు-కున్నడని చెప్పారు. అవును రేవంత్ రెడ్డి గారూ.. మీ అసమర్థ పాలనలో అమలు కాని హామీలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారు అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రుణమాఫీ ఎగ్గొట్టినందుకు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ బావురుమంటు-న్నందుకు.. కల్లాల దగ్గర పడిగాపులు కాస్తూ కన్నీరు పెట్టు-కుంటు-న్నందుకు.. వడగండ్లతో పంట నష్టపోయి గుండెలు బాదుకుంటు-న్నందుకు రైతులు.. మిమ్మల్నే గుర్తు చేసుకుంటున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మి కింద నెల నెలా రావాల్సిన 2500 ఇంకా రావడం లేదని ఆడబిడ్డలు.. కల్యాణ లక్ష్మి కింద రావాల్సిన తులం బంగారం కోసం ఆడపిల్ల తల్లిదండ్రులు.. మీరిస్తామన్న స్కూటీ-ల కోసం ఆశగా ఎదురు చూస్తున్న యువతులు.. పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని అన్నారు. విద్యాభరోసా కింద ఇస్తామన్న 5 లక్షల కార్డు కోసం విద్యార్థులు.. ఏడాదిలో ఇస్తామని చెప్పి ఏడాదిన్నర దాటు-తున్నారని 2లక్షల ఉద్యోగాల కోసం, ఏ నెలకు ఆ నెలకు ఖాళీలను భర్తీ చేస్తూ ప్రకటిస్తామన్న జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగులు గుర్తు చేసుకుంటు-న్నారని చెప్పారు. ఇంకా పింఛన్లు పెంచుతలేవని అవ్వాతాతలు, దివ్యాంగులు, నిస్సహాయులు.. డీఏ, పీఆర్సీ, పింఛన్ ప్రయోజనాల కోసం ఉద్యోగులు, రి-టైర్డ్ ఉద్యోగులు.. తమను ఎప్పుడు ప్రభుత్వంలో విలీనం చేస్తారా అని ఆర్టీసీ కార్మికులు నిత్యం నిన్నే తలుచుకుంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి అతిశయోక్తులు ఎట్లా ఉంటాయంటే, అమాస నాడు పున్నమి వెన్నల అనగలడని హరీశ్‌రావు సె-టైర్ వేశారు. ఓవైపు నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు కండ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తుంటే, నిరుద్యోగులే నోటిఫికేషన్లు వద్దంటు-న్నారని తుపాకీ రాముని డైలాగులు పేలుస్తూ కామెడీ చేస్తున్నడని అన్నారు.

# తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలిపింది. నేడు కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్‌పేట్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు- పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాల కారణంగా ఎండ తీవ్రత తగ్గనుంది. పగటిపూట ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీల మేర తగ్గే అవకాశముంది. బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు పూర్తిగా విస్తరించి ఉన్నాయి. తొలుత ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే, కాస్త ముందుగా 24నే కేరళ తీరంలోకి ప్రవేశించి, జూన్ మొదటి వారంలోనే తెలంగాణలోకి ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి.రెండు మూడు రోజుల్లో దక్షిణ అరేబియా, మాల్దీవులు, కొమోరిన్ సహా బంగాళాఖాతం లోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి. మరోవైపు మధ్య మహారాష్ట్ర సహా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ వరకు 0.9 కి.మీ ఎత్తులో ఓ ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు మరో ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. మరోవైపు అంచనా వేసిన సమయానికంటే ముందుగానే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశమున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది.

# రాష్ట్రంలో 77 మంది ఐపీఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

శ్రీకాంత్ బదిలీ అయ్యారు. మేడ్చల్ ఏసీపీగా సీహెచ్.శంకర్ రెడ్డి, సంతోశ్ నగర్ ఏసీపీగా సుఖ్‌దేవ్ సింగ్, మలక్‌ఫేట ఏసీపీగా సుబ్బారామిరెడ్డి, హుస్నాబాద్ ఏసీపీగా సదానందం, గాంధీనగర్(హైదరాబాద్) ఏసీపీగా ఏ.యాదగిరి బదిలీ అయ్యారు. చిక్కడపల్లి ఏసీపీగా ఉన్న ఎల్.రమేశ్ కుమార్, మేడ్చల్ ఏసీపీగా ఉన్న బి.శ్రీనివాస్ రెడ్డి, సంతోశ్‌నగర్ ఏసీపీ ఎండీ గౌజ్, మలక్‌పేట ఏసీపీ జి.శ్యామ్ సుందర్, హుస్నాబాద్ ఏసీపీ వి.సతీశ్‌ను డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని ఆదేశించారు.

## ప్రజల ప్రాణాలపై కూడా దృష్టి పెట్టరా

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సోమవారం అగ్ని ప్రమాద ప్రదేశానికి వెళ్లి కెటిఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కుటుంబంలో జరిగిన విషాద ఘటన ఇంకొకరికి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్‌లో ఆక్సిజన్ మాస్క్ లేకుండా, ఫైర్ ఇంజన్‌లో నీళ్ళు లేకుండా ఘటనా స్థలానికి రావడం వల్లనే మా కుటు-ంబ సభ్యులను కోల్పోయాం అని బాధితులు చెప్తున్నారని అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటు-ంబాలకు రూ.5 లక్షలు కాదు.. రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. కాగా, ఈ ప్రమాదంపై స్పందించిన ప్రభుత్వం.. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటించారు.

# దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు..

(మొదటి పేజీ తరువాయి)

గత వారం కేరళలో 69 కొత్త కరోనా కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్రలో 44, తమిళనాడులో 34 కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్రలో కరోనాతో ఇద్దరు మరణించినట్లు తెలుస్తున్నది. అయితే అవి కరోనా మరణాలు కాదని డాక్టర్లు తెలిపారు. చనిపోయిన ఇద్దరికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యిందని చెప్పారు. అయితే ఇతర అనారోగ్య కారణాలతో వారు మరణించినట్లు వివరించారు. మహారాష్ట్రలో ప్రస్తుతం 56 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు.

## అఫ్ఘానిస్థాన్‌ను వణికించిన భూకంపం..

(మొదటి పేజీ తరువాయి)

ఆ దేశంలో భూకంపం సంభవించడం ఇది నాలుగో సారి కావడం గమనార్హం. వరుస భూకంపాలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.అంతకుముందు అంటే ఆదివారం చైనా లో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. రిక్టరు స్కేలుపై 4.5 తీవ్రతతో ప్రకంపనలు నమోదైనట్లు నేషనల్ షెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భారత కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి 11 గంటలకు ఈ భూకంపం సంభవించినట్లు తెలిపింది. భూగర్భంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. చైనాతోపాటు టిబెట్‌లో కూడా ఆదివారం రెండుసార్లు భూమి కంపించినట్లు ఎన్సీఎస్ తెలిపింది. మొదటి భూకంపం 3.8 తీవ్రతతో మధ్యాహ్నం 1:14 గంటలకు సంభవించగా, సాయంత్రం 5:07 గంటలకు మరోసారి భూమి కంపించింది. దీని తీవ్రత 3.7గా నమోదైందని ఎన్సీఎస్ వెల్లడించింది. మయన్మార్ లోనూ ఆదివారం ఉదయం భూ ప్రకంపనలు నమోదయ్యారు. 3.9 తీవ్రతతో భమి కంపించింది.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811



## గాజాను పూర్తిగా స్వాధీనం చేసుకుంటాం

– ఇజ్రాయిల్ ప్రధాని



**తెలంగాణవీణ, క్రీడలు : గాజా**

గాజాస్ట్రిప్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకుంటామని ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యహూ తెలిపారు. సోమవారం ఆయన ఓ వీడియోను పోస్టు చేశారు. గాజాస్ట్రిప్‌ను సంపూర్ణంగా స్వాధీనం చేసుకునే వరకు ఇజ్రాయిల్ వెనుకడుగు వేయబోదన్నారు. గాజాస్ట్రిప్ వద్ద భీకర పోరు సాగుతోందని, దాంట్లో ప్రగతి సాధిస్తున్నట్లు ఆయన చెప్పారు. గాజాస్ట్రిప్ ఏరియాను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుంటామన్నారు. విజయం సాధించాలంటే ఆ దిశగానే ప్రయత్నాలు సాగించాల్సి ఉంటుందన్నారు.ఆదివారం గాజాపై ఇజ్రాయిల్ భీకర దాడులు చేసింది. ఆ దాడుల్లో సుమారు 103 మంది మరణించినట్లు తెలుస్తోంది. దీంతో నార్తర్న్ గాజాలో ఉన్న ఆస్పత్రిని మూసివేశారు. హమాస్ మిలిటెంట్ గ్రూపుపై వత్తిడి పెంచుతున్నట్లు నెతనహ్యూ తెలిపారు. వేల సంఖ్యలో రిజర్వ్ సైనికులను రప్పిస్తున్నట్లు ఇజ్రాయిల్ మిలిటరీ చీఫ్ వెల్లడించారు. గాజాలోకి స్వల్ప స్థాయిలో ఆహార పదార్థాలను సరఫరా చేసేందుకు అనుమతి ఇవ్వనున్నట్లు ఇజ్రాయిల్ చెప్పింది. దాదాపు 11 వారాల పాటు ఉన్న నిషేధంతో గాజాలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆహార కొరత ఉన్నట్లు వస్తున్న వార్తలకు యూఎన్ స్పందించింది. గాజాస్ట్రిప్ ప్రాంతంలోకి ఆహారాన్ని పంపే విషయంపై ఇజ్రాయిల్‌తో చర్చించనున్నట్లు యూఎన్ పేర్కొన్నది. ఖాన్ యూనిస్ ప్రాంత నివాసలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. శని, ఆదివారాల్లో జరిగిన దాడల్లో వందల మంది చనిపోయారని, దాంట్లో డజన్ల సంఖ్యలో పిల్లలు ఉన్నట్లు హాస్పిటల్ వర్గాలు చెబుతున్నాయి. హమాస్ చెరలో ఉన్న బంధీలను విడిపించే ప్రయత్నం జరుగుతున్నట్లు ఇజ్రాయిల్ చెప్పింది.

## కాళేశ్వరంలో కొనసాగుతున్న పుష్కరాలు

పుణ్యస్నానాల కోసం తరలి వస్తున్న భక్తులు



**తెలంగాణవీణ, క్రీడలు :కాళేశ్వరం,**

కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కరాలు కొనసాగుతున్నాయి. ఐదోరోజు సోమవారం కూడా భక్తులు పుణ్యస్నానాలకు తరలి వచ్చారు. సోమవారం కావడంతో కాళేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగో రోజైన ఆదివారం సెలవు కావడంతో భారీగా భక్తులు తరలివచ్చారు. త్రివేణి సంగమ పుష్కరిణి ఐదురోజులుగా జనంతో సందడిగా మారింది. తెలంగాణతో పాటు– ఇతర రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు పరవశించారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి.. శ్రీకాళేశ్వర, ముక్తీశ్వర స్వామివార్లను దర్శించుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. మహిళలు సరస్వతి తీరం వెంట సైకత లింగాలు ఏర్పాటు– చేసి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. చీర, సారె సమర్పించి నదిలో దీపాలు వదిలారు. ముత్తయిదువులకు వాయినాలిచ్చి ఆశీర్వచనాలు పొందారు. సాయంత్రం సమయంలో నదీతీరాన సరస్వతి విగ్రహం ముందు నిర్వహించిన మహాహారతి క్రతువును చూసి భక్తులు పరవశించిపోయారు. ఆదివారం పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యాశంకర భారతి మహాస్వామి పుష్కరస్నానం చేసి ఆలయ దర్శనం చేసుకున్నారు. పుష్కర స్నానాలు చేసిన భక్తులు శ్రీకాళేశ్వర, ముక్తీశ్వర స్వామి సన్నిధానానికి చేరుకున్నారు.

GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదు..

–పాక్ నుంచి అణు దాడి సంకేతాలు లేవు



**తెలంగాణవీణ, క్రీడలు : న్యూఢిల్లీ**

భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అలాగే పాక్ నుంచి ఎలాంటి అణు దాడి సంకేతాలు లేవని పేర్కొంది. సోమవారం పార్లమెంటరీ కమిటీ సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి సమాధానం ఇచ్చారు. భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదని తెలిపారు. సైనిక చర్యలు నిలిపివేయాలన్న నిర్ణయం రెండు దేశాల ద్వైపాక్షిక స్థాయిలో తీసుకున్నట్లు చెప్పారు.కాగా, భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణకు తాను సహకరించినట్లు అమెరికా అధ్యక్షుడు సుమారు ఏడుసార్లు అన్నారు. దీనిపై భారత్ ఎందుకు మౌనంగా ఉన్నదని కొంతమంది ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించారు. అయితే విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఈ వాదనను ఖండించారు. 'కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ఎలాంటి పాత్ర పోషించలేదు. మూడవ పక్షం ప్రమేయం లేని ద్వైపాక్షిక నిర్ణయం' అని ఆయన అన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయని ఇండియా టుడే పేర్కొంది. మరోవైపు భారత్, పాకిస్థాన్ మధ్య ఘర్షణ సాంప్రదాయ యుద్ధ పరిధిలోనే ఉన్నదని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి తెలిపారు. పాకిస్థాన్ నుంచి ఎలాంటి అణు దాడి సంకేతాలు లేవని చెప్పారు. మే 10న రెండు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో)లు అన్ని సైనిక చర్యలను నిలిపివేయడంపై ఒక అవగాహనకు వచ్చారని పలువురి సభ్యుల ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. కాగా, చైనా సైనిక ఆయుధాలు, హార్డ్‌వేర్‌ను పాకిస్థాన్ వినియోగించడంపై ప్రతిపక్ష సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే 'వారు (పాక్) ఏమి ఉపయోగించినా పర్వాలేదు. వారి వైమానిక స్థావరాలను మనం తీవ్రంగా ఢీకొట్టామన్నదే ముఖ్యం' అని విక్రమ్ మిస్రి తెలిపారు. కోల్పోయిన భారతీయ యుద్ధ విమానాల సంఖ్య గురించి కొందరు సభ్యులు ప్రశ్నించారు. అయితే జాతీయ భద్రతా సమస్యగా పేర్కొంటూ సమాధానం చెప్పేందుకు మిస్రి నిరాకరించారు. మరోవైపు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాటలను తప్పుగా అర్థం చేసుకోవద్దని పార్లమెంట్ కమిటీ సభ్యులను విక్రమ్ మిస్రి కోరారు. ఆపరేషన్ సిందూర్ మొదటి దశ తర్వాత పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద లక్ష్యాలను మాత్రమే ధ్వంసం చేసినట్లు పాకిస్థాన్‌కు జైశంకర్ తెలియజేశారని ఆయన స్పష్టం చేశారు.

## జడ్జిలందరికి సమానంగా పెన్షన్

–కేంద్రానికి సుప్రీం ధర్మాసనం ఆదేశం



**తెలంగాణవీణ, క్రీడలు : న్యూఢిల్లీ,**

అదనపు న్యాయమూర్తులతో సహా హైకోర్టు న్యాయమూర్తులందరికీ పూర్తి స్థాయిలో సమాన పెన్షన్ అందజేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని సోమవారం నాడు ఆదేశించింది. హైకోర్టు మాజీ న్యాయమూర్తులకు సంవత్సరానికి రూ.15 లక్షలు పెన్షన్ చెల్లించాలని అత్యున్నత న్యాయస్థానం కీలక తీర్పు చెప్పింది. కొంతమంది హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులకు తక్కువ పెన్షన్ ఇస్తుండటంపై ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఉద్యోగంలో చేరిన తేదీ, వారు అడిషనల్ జడ్జిలుగా రిటైర్ అయ్యారా, ఆ తర్వాత పర్మనెంట్ పోస్టులు ఇచ్చారా? అనే దానితో ప్రమేయం లేకుండా జడ్జిలందరికీ పూర్తి పెన్షన్ చెల్లించాలని జస్టిస్ అగస్టిన్ జార్జి అభిప్రాయపడ్డారు. జడ్జీలు చేరిన సమయం, డిజిగ్నేషన్ ఆధారంగా వ్యత్యాసం చూపడం సమానత్వమనే ప్రాథమిక హక్కుకు విరుద్ధమని అన్నారు. శాశ్వత న్యాయమూర్తులకు ఇచ్చే పెన్షన్, రి–టైర్‌మెంట్ ప్రయోజనాలనే మృతిచెందిన అదనపు హైకోర్టు న్యాయమూర్తుల కుటుంబాలకూ ఇవ్వాలని ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది.

## గ్రేటర్ బంగ్లాదేశ్ మ్యాప్‌లో భారత రాష్ట్రాలు!

రూపొందించిన ఇస్లామిస్ట్ గ్రూప్



**తెలంగాణవీణ, క్రీడలు : ఢాకా**

ఢాకాలో టర్కిష్ ఎన్జీవో మద్దతు ఉన్న ఒక ఇస్లామిస్ట్ గ్రూప్ వివాదాస్పద గ్రేటర్ బంగ్లాదేశ్ మ్యాప్‌ను ప్రదర్శించింది. అందులో భారత్‌కు చెందిన పలు తూర్పు, ఈశాన్య రాష్ట్రాలు తమ దేశంలో భాగమేనని ప్రకటించింది. ఎకనామిక్స్ టైమ్స్ కథనం ప్రకారం సల్తానత్–ఎ–బంగ్లా అనే గ్రూప్ ఈ గ్రేటర్ బంగ్లాదేశ్ మ్యాప్‌ను విడుదల చేసింది.ఈ మ్యాప్‌లో మయన్మార్‌లోని ఆరకాన్ రాష్ట్రం, భారత్‌కు చెందిన బీహార్, జార?ండ్, ఒడిశాతో పాటు యావత్ ఈశాన్య రాష్ట్రాలు గ్రేటర్ బంగ్లాదేశ్‌లో భాగంగా చూపించారు. ఢాకాలోని పలు యూనివర్సిటీ హాళ్లలో, విద్యార్థులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ మ్యాప్ దర్శనమిస్తున్నది.

# ఆపరేషన్ సిందూర్‌తో పాక్ కుయుక్తులు

స్వర్ణదేవాలయంపై దాడికి యత్నం
తిప్పకొట్టిన భారత సైన్యం
వీడియోలు విడుదల చేసిన ఆర్మీ



**తెలంగాణవీణ, క్రీడలు : న్యూఢిల్లీ,**

పాకిస్తాన్ దాష్టీకాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నారు. భారత దేశంలో ప్రార్థనామందిరాలు, ఆలయాలపై దాడులు చేయడం ద్వారా అంతర్గత విభేదాలకు తెరలేపాలని చూసింది. ఇటీవలి దాడుల్లో ఇదే లక్ష్యంగా భారత్‌లో ప్రముఖ స్థలాలపై డ్రోన్ దాడులకు తెగించింది. ఇందులో స్వర్ణదేవాలయం కూడా ఉన్నట్లు సైనికాధికారులు ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ ను జీర్ణించుకోలేని పాకిస్థాన్.. మనదేశం మీదకు క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ తర్వాత అక్కసుతో పంజాబ్‌లో అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని లక్ష్యంగా చేసుకుందని మేజర్ జనరల్ కార్తిక్ సి శేషాద్రి వెల్లడించారు. వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టామని తెలిపారు. మన ఆపరేషన్ తర్వాత పాక్ దాడులకు పాల్పడుతుందని భారత సైన్యం అంచనా వేసింది. మిలిటరీ టార్గెట్లతో పాటు– పౌరులకు చెందిన సదుపాయాలు, మతపరమైన ప్రాంతాలపై రెచ్చగొట్టే చర్యలు ఉండొచ్చని ఊహించింది. పాక్‌కు ఎలాంటి కచ్చితమైన లక్ష్యాలు లేవని తెలుసు. గోల్డెన్ టెంపుల్‌ను లక్ష్యంగా చేసుకొనే అవకాశాలు కనిపించాయి. ముందుగానే ఊహించడంతో దానికి అదనపు రక్షణ కల్పించాం. పూర్తిగా సిద్ధమయ్యాం. మన ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ గన్నర్స్.. పాకిస్థాన్ సైన్యం ప్రణాళికలను తిప్పికొట్టారు. మన స్వర్ణ దేవాలయంపై ఒక్క గీత కూడా పడకుండా అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేశారని మేజర్ జనరల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత సైన్యం పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ మెరుపు దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయారు. దాంతో వందలాదిగా పాక్ డ్రోన్స్, మిసైల్స్‌ను భారత్‌పై ప్రయోగించింది. మన ఎస్–400, ఆకాశ్ తదితర మన గగనతల రక్షణవ్యవస్థలు అద్భుతరీతిలో వాటిని నేలమట్టం చేశాయి. వాటిని ఎక్కడికక్కడ కూల్చేశాయి. దానికి సంబంధించిన వీడియోను వెస్ట్రన్ కమాండ్ పోస్టు చేసిన సంగతి తెలిసిందే. ఇక పాక్ డ్రోన్లు, మిస్సైళ్ల శకలాలు చెల్లాచెదురుగా పడిన వీడియోలు పెద్దఎత్తున సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన సంగతి తెలిసిందే.

## శ్రీవారికి అఖండాల విరాళం



**తెలంగాణవీణ, క్రీడలు : తిరుమల,**

తిరుమల శ్రీవారికి శతాబ్దాల అనంతరం అఖండాలను మైసూరు రాజమాత ప్రమోదా దేవి విరాళంగా అందజేశారు. రంగనాయకుల మండపంలో రెండు భారీ వెండి అఖండ దీపాలను సోమవారం అందించారు. ఈ అఖండాలు గర్భగుడిలో వెలిగించే సంప్రదాయ దీపాలు. సుమారు 300 సంవత్సరాల క్రితం అప్పటి మైసూరు మహారాజు ఇలాంటి దీపాలను ఆలయానికి విరాళంగా అందించినట్లు– చరిత్రలో ఉంది. ఇప్పుడు మళ్లీ మైసూరు రాజమాత వాటిని సమర్పించారు. ఒక్కో వెండి అఖండం సుమారు 50 కిలోల బరువుంటుంది. టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు, అదనపు ఇఒ సి.హెచ్. వెంకయ్య చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంపాదకీయం

# ఎన్నికలకు ముందే గ్రామాలు బలపడాలి !

స్థానిక ఎన్నికలు ఇదిగో అదిగో అంటూ కాలం గడిపేస్తున్నారు. ఇప్పటికైతే ఎప్పుడు ఎన్నికలు జరుపు తారన్న గ్యారెంటీ లేదు. తమకు పరిస్థితలు అనుకూలంగా ఉన్నాయా లేదా అన్న ధోరణిలో తెలుగు వల్లభులు లెక్కలు వేసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో సానుకూల పరిస్థితుల కోసం చూస్తున్నారు. ఈ క్రమంలో వివిధ కార్యక్రమాలతో ప్రజల్లో మంచి మెప్పు పొందేలా కార్యక్రమాలు చేస్తున్నారు. అయితే ఎవరు అధికారంలోకి వచ్చినా స్థానిక సంస్థలను బలోపేతం చేసి, గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించడం లేదు. గ్రామస్థాయిలో కూడా పెత్తనం తమ చేతుల్లో ఉండేలా చూస్తున్నారు. వారు విధించే పన్నులను, పనులను వీరే చేస్తున్నారు. దీంతో గ్రామాలు ఆర్థికంగా బలపడడం లేదు. పెత్తనం తమ గుప్పిట్లో పెట్టుకుని సర్పంచ్‌లను డమ్మీలుగా గామర్చారు. గత జగన్ ప్రభుత్వం ఎపిలో సర్పంచ్‌లకు సమాంతరంగా వలంటీర్ల వ్యవస్థను ప్రవేశ పెట్టారు. చంద్రబాబు జన్మభూమి కమిటీలను పెట్టారు. ఇప్పుడు తెలంగాణలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తామంటున్నారు. రాజీవ్ గాంధీ స్థానిక ప్రభుత్వాల బలోపేతం కోసం తీసుకుని వచ్చిన రాజ్యాంగ సవరణలను తుంగలో తొక్కుతున్నారు. గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాలకురచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామస్థాయి లో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగడం లేదు. కేంద్రం నేరుగా నిధులు ఇవ్వడం ద్వారా గ్రామాలను బలోపేతం చేయాలని కేంద్రం ఆలోచన చేసినా అందుకు పాలకులు సిద్దంగా లేరు. వివిధ పథకాలతో చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకోవడం లేదు. గ్రామాలు చేయాల్సిన నిర్ణయాలను సచివాల స్థాయిలో తీసుకుంటున్నారు. ఎన్నికైన సర్పంచ్‌లను డమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించకుండా..వారిని పనిచేయనీయ కుండా పెత్తనం చెలాయిస్తున్న తీరు వల్ల గ్రామాల సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్దం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్దం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్దకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ద తక్కువనే చెప్పాలి. ఇప్పటికీ ఆరుబయట మల విసర్జన అన్నది అలవాటుగా కొనసాగుతోంది. నిత్యం టీవీల్లో పత్రికల్లో ప్రకటనల ద్వారా ప్రజల్లో చైతన్యానికి కృషి చేస్తున్నా వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు పూర్తి కావడం లేదు. అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. వ్యక్తిగత మరుగుదొడ్ల కు 12వేల ఆర్థిక సాయం అందిస్తున్నా గ్రామాల్లో ప్రజలు వెంటనే మరుగదొడ్లు నిర్మించు కునేందుకు ముందుకు రావడం లేదు. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామాలను యూనిట్‌గా చేసి సర్పంచ్‌లకు బాధ్యత అప్పగించి ఉంటే ఇది వందశాతం సక్సెస్ అయ్యి ఉండేది. కానీ గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్ లను బాధ్యులను చేయక పోవడం వల్ల కార్యక్రమాలు విజయవంతం కావడం లేదు. గ్రామస్థాయిలో పని ఏదైనా సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా అమలు చేయాల్సి ఉంది. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. దీంతో వ్యవస్థ బలోపేతం అవుతుంది. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురుగుకాల్వల్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసేవారు లేనందున దుర్వాసన వెదజల్లు తుండటంతో పల్లె ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. రహదారుల్లోనే మురుగు నీరు ప్రవహిస్తుండటం దోమల బెడద తీవ్రం కావడంతో రోగాల బారిన పడుతున్నారు. అనేక అంటురోగాలు ప్రబలుతున్నాయి. మలేరియా, డెంగ్యూ విజృంభిస్తోంది. సర్పంచ్‌లు ఉన్నా లేకున్నా ఈ పనులను పెద్దగా పట్టించుకోవడంలేదు. ఇలాంటి సమస్యలనే ఇప్పుడు అధ్యయనం చేయాలి.

# బీహార్‌లో రెండు చోట్ల చెలరేగిన హింస..

**–రాళ్లదాడుల్లో పోలీసులకు గాయాలు**




**తెలంగాణవీణ, క్రీడలు : పాట్నా**

బీహార్‌లో రెండు చోట్ల హింసాత్మక సంఘటనలు జరిగాయి. గ్రామస్తులు రాళ్ల దాడులకు పాల్పడ్డారు. ఈ సంఘటనల్లో పలువురు పోలీసులు గాయపడ్డారు. దీంతో ఆయా ప్రాంతాల్లో పోలీస్ బలగాలను మోహరించారు. ససారాం జిల్లాలోని సాగర్ ప్రాంతానికి చెందిన షాబాజ్ ఆలం మే13న అదృశ్యమయ్యాడు. మే 16న కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం రాత్రి దలేల్‌గంజ్ టౌన్ పోలీస్ స్టేషన్ పాత భవనం సమీపంలోని మురుగు కాలువలో షాబాజ్ మృతదేహం కనిపించింది. అతడు హత్యకు గురికావడంపై సాగర్ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొన్నది.కాగా, సోమవారం ఉదయం ఆ ప్రాంతవాసులు ఆందోళన చేపట్టారు. పోలీసుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులపైకి రాళ్లురువ్వారు. ఈ హింసాత్మక సంఘటనలో దాల్మియా నగర్ ఎస్‌హెచ్‌వో సుశాంత్ కుమార్‌తో సహా పలువురు పోలీసులు గాయపడ్డారు. వారిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు. పరిస్థితిని అదుపు చేసేందుకు ఆ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో పోలీస్ బలగాలను మోహరించారు. రాళ్లదాడికి పాల్పడిన ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. మరో సంఘటనలో భాగల్పూర్ జిల్లాలోని పాసి తోలా గ్రామంలో అక్రమ మద్యం వ్యాపారం జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఆదివారం రాత్రి వేళ పోలీస్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. మద్యం వ్యాపారి ఇంట్లో 20 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా ఒక గుంపు పోలీసులపైకి రాళ్లు విసిరింది. ఈ సంఘటనలో ముగ్గురు పోలీసులు గాయపడ్డారు. దీంతో అదనపు పోలీస్ బలగాలను అక్కడకు రప్పించారు. మహిళలతో సహా పది మందిని అదుపులోకి తీసుకున్నారు.

# చర్చల ద్వారా భారత్‌తో వాణిజ్య సమస్యలను పరిష్కరించుకుంటాం

**తెలంగాణవీణ, క్రీడలు : బంగ్లాదేశ్**



బంగ్లాదేశ్ ను కట్టడి చేసేందుకు భారత ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. ఆ దేశ దిగుమతులపై న్యూ ఢిల్లీ పలు ఆంక్షలు విధించింది. ఈ నేపథ్యంలో భారత్‌తో నెలకొన్న వాణిజ్య సమస్యలపై మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం తాజాగా స్పందించింది. భారత్‌తో ఉన్న అన్ని అపరిష్కృత వాణిజ్య సమస్యలను పరిష్కరించుకుంటామని తెలిపింది.ఈ మేరకు బంగ్లా వాణిజ్య సలహాదారు షేక్ బషీరుద్దీన్ విలేకరులతో మాట్లాడుతూ.. వాణిజ్య ఆంక్షలపై భారత ప్రభుత్వం నుంచి తమకు ఇంకా ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని తెలిపారు. 'భారతదేశం తీసుకున్న చర్యల గురించి మాకు ఇంకా అధికారికంగా ఎలాంటి సమాచారం అందలేదు. న్యూ ఢిల్లీ నుంచి సమాచారం వచ్చిన తర్వాత మేము చర్యలు తీసుకుంటాం. ఏవైనా సమస్యలు ఉంటే ఇరుపక్షాలు చర్చించి వాటిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తాయి' అని అన్నారు.కాగా, గత నెలలో భారత్ నుంచి వచ్చే సరకులపై బంగ్లా ఆంక్షలు విధించింది. దీనికి ప్రతిస్పందనగా.. బంగ్లాదేశ్ నుంచి దిగుమతులపై న్యూఢిల్లీ ఆంక్షలు విధించింది. బంగ్లాదేశ్ నుంచి రెడీమేడ్ దుస్తులు కేవలం కోల్‌కతా, నవ సేవ నౌకాశ్రయాల గుండా మాత్రమే భారత్‌లోకి అనుమతిస్తామని కేంద్రం తెలిపింది. రెడీమేడ్ గార్మెంట్స్, ప్లాస్టిక్స్, కలప ఫర్నిచర్, కార్బొనేటెడ్ డ్రింక్స్, ప్రాసెస్డ్ ఫుడ్ ఐటమ్స్, వంటి వాటిని ఈశాన్య రాష్ట్రాలైన మేఘాలయ, అస్సాం, త్రిపుర, మిజోరం, ఫుల్‌బరి, కస్టమ్స్ స్టేషన్స్ గుండా రోడ్డు మార్గంలో భారత్‌లోకి ప్రవేశించడంపై నిషేధం విధించింది. దాదాపు ఐదు వారాల క్రితం ట్రాన్స్‌షిప్‌మెంట్ అవగాహనను భారత్ రద్దు చేసింది.

# ఇండోనేషియాలో బద్దలైన లెవోటోబి లకి లకి అగ్నిపర్వతం..

**– 6 కిలోమీటర్ల వరకు కమ్మేసిన బూడిద**



**తెలంగాణవీణ, క్రీడలు : జకార్త**


ఇండోనేషియాలోని లెవోటోబి లకి లకి అగ్నిపర్వతం మరోసారి బద్దలైంది. అగ్నిపర్వత శిఖరం నుంచి 1.2 కిలోమీటర్ల ఎత్తు వరకు బూడిద ఎగసిపడింది. దీంతో భూమిని, ఆకాశాన్ని ఏకం చేసినట్లు కనిపిస్తున్నది. ఫ్లోర్స్ ద్వీపంలో ఉన్న లకిలకి అగ్నిపర్వతం సోమవారం ఉదయం 9.36 గంటలకు విస్ఫోటనం చెందిందని ఇండోనేషియా వోల్కనాలజీ ఏజెన్సీ వెల్లడించింది. అంతకుముందు ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా బద్దలైందని తెలిపింది. దీంతో శిఖరం నుంచి 6 కిలోమీటర్ల ఎత్తు వరకు బూడిద వెలువడిందని పేర్కొంది.బూడిద నుంచి తమనుతాము రక్షించుకునేందుకు ప్రజలు ఫేస్‌మాస్కులు ధరించాలని అగ్నిపర్వత సమీప ప్రాంతాల వాసులకు సూచించింది. ప్రజలు అగ్నిపర్వతం చుట్టుపక్కల ఆరు కిలోమీటర్ల వరకు ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించవద్దని తెలిపింది. కాగా, 1,584 మీటర్ల (5,197 అడుగులు) ఎత్తున్న లకిలకి అగ్నిపర్వతం చాలా క్రియాశీలకంగా ఉన్నది. ఈ ఏడాది మార్చి 21న విస్ఫోటనం చెందింది. అదేవిధంగా గతేడాది నవంబర్ 7న కూడా బద్దలైంది. అగ్నిపర్వత శిఖరం నుంచి 8 వేల మీటర్ల ఎత్తున బూడిద ఎగసిపడింది.

# పెరుగుతున్న దేశ ద్రోహుల జాబితా

**-తాజాగా హర్యానా నుహ్‌లో మరొకరి అరెస్ట్**

**-అరెస్టయిన వారంతా ఐఎస్‌ఐకు సహకరిస్తున్న వారే**

**తెలంగాణవీణ, క్రీడలు : న్యూఢిల్లీ,**



పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేస్తున్న పలువురు భారతీయుల్ని అధికారులు గుర్తించి ఎక్కడికక్కడ అరెస్ట్ చేస్తున్నారు. ఇప్పటికే హర్యానా, పంజాబ్, యూపీలో దాదాపు ఎనిమిది మంది గుఢచారులను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అరెస్టయిన వారిలో విద్యార్థి, యూట్యూబర్, వ్యాపారవేత్త, గార్డ్ తదితరులు ఉన్నారు. తాజాగా మరో వ్యక్తిని అరెస్ట్ చేశారు. హర్యానా లోని నుహ్‌లో ఓ అనుమానితుడిని అధికారులు సోమవారం అరెస్ట్ చేశారు. నిందితుడు మేవాట్ జిల్లా టౌరు తహసీల్‌లోని కంగర్కా గ్రామానికి చెందిన మహ్మద్ తారీఫ్‌గా గుర్తించారు. అతడు పాక్ ఏజెంట్లకు భారత సమాచారాన్ని చేరవేస్తున్నట్లు గుర్తించారు. కాగా, నుహ్‌లో ఇప్పటికే ఓ వ్యక్తిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రజక గ్రామానికి చెందని అర్మాన్‌ను గూఢచర్యం ఆరోపణలపై రెండు రోజుల క్రితం అరెస్ట్ చేశారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేస్తున్నారన్న ఆరోపణలపై ఇప్పటికే దేశవ్యాప్తంగా మొత్తం ఎనిమిది మంది అనుమానితుల్ని అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వారిలో గజాలా (పంజాబ్), యాసీన్ మొహమ్మద్, నోమాన్ ఇలాహి (యుపీ), 26 ఏళ్ల అర్మాన్ (నుహ్), 25 ఏళ్ల దేవేంద్ర సింగ్ ధిల్లాన్ (కైతాల్), మహమ్మద్ ముర్తజా అలీ (జలంధర్), జ్యోతి మల్హోత్రా (హర్యానా యూట్యూబర్), షహజాద్ (యుపీ మొరాదాబాద్) ఉన్నారు. తాజా అరెస్ట్‌తో తొమ్మిది మంది గూఢచారులను అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు అయ్యింది. వీరంతా పాక్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఐఎస్ఐ కోసం పనిచేస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు.తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లు–..తమ స్వార్థం కోసం తల్లిలాంటి దేశానికి ద్రోహం చేస్తున్న వాళ్లు వీరంతా అని చెప్పుకోవాలి. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతో మొదలుపెడితే.. ఇప్పటి వరకు పాక్ కోసం పని చేస్తున్నట్లు– భావిస్తున్న 11 మంది గూఢాచారులు బయటపడ్డారు. భారత్, పాక్ యుద్ధం తర్వాత పోలీసులు, నిఘా వర్గాలు, ఇతర అధికారుల చేతికి వీరు చిక్కారు. వీరంతా హర్యానా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారు కావటం గమనార్హం. ఆ 11 మంది గురించిన వివరాల్లోకి వెళితే.. జ్యోతి మల్హోత్రాది హర్యానాలోని హిసర్. 33 ఏళ్ళ జ్యోతికి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ట్రావెలింగ్ వీడియోలు చేస్తూ ఉంటుంది. యూట్యూబ్‌లో ట్రావెల్ విత్ జో పేరిట ఛానల్ ఉంది. ఢిల్లీలోని పాకిస్తాన్ హై కమిషన్‌కు చెందిన డానిష్ అనే ఉద్యోగితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో పాకిస్తాన్ కోసం గూఢాచారిగా పని చేయటం మొదలెట్టింది. పంజాబ్‌లోని మస్తఫుర్‌కు చెందిన దేవేంద్ర సింగ్ దిల్హన్ పాటియాల లోని ఖల్సా కాలేజీలో ఎమ్ఏ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. కొన్నేళ్ల క్రితం ఇతడికి పాకిస్తాన్ ఇంటెలిజెన్స్, ఐఎస్ఐలతో పరిచయం అయింది. అప్పటినుంచి భారత్‌కు వ్యతిరేకంగా పని చేస్తున్నాడు. మే 12వ తేదీన తన ఫేస్‌బుక్ ఖాతాలో పిస్టోళ్లు, గన్నుల ఫోటోలు పెట్టి అరెస్ట్ అయ్యాడు.

# పేద ప్రజలకు మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**తెలంగాణ వీణ/ చేగుంట**

పేదవారు సైతం కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటే ఆర్థిక ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఐదు లక్షల రూపాయలు ఉన్న ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంచడం జరిగిందని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు, చేగుంట మండల కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11 మంది ఇటీవల ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు, 11 మంది లబ్ధిదారులకు 6 లక్షల 54 వేల రూపాయలు మంజూరు చేసిన చెక్కులను నేడు లిదుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు.శ్రీనివాస్ రెడ్డి,పంపిణీ చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఐదు లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, పేదవారికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం చేయించుకుంటే ఆర్థిక ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కూడా







పేదలకు ఒక వరం లాంటిదని ఆసుపత్రిలో చికిత్స పొల్గొన్నారు

చేయించుకొని బిల్లులన్నీ జత చేసి దుబ్బాక నియోజకవర్గం లోని క్యాంప్ కార్యాలయంలో అందించాలని ఆయన సూచించారు ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ వెంగల్ రావు, ఉపాధ్యక్షులు m శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ మహేష్ ఓబీసీ సెల్ అన్నం ఆంజనేయులు ఎస్సీ సెల్ స్టాలిన్ నర్సింలు, St సెల్ ఫకీర్ నాయక్, కిసాన్ సెల్ చౌదరి శ్రీనివాస్, సోమ వెంకటేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,సాయి కుమార్ గౌడ్, సంద్రుగు శ్రీకాంత్ సీనియర్ నాయకులు పుర్ర ఆగం,జింక్క శ్రీనివాస్,వివిధ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు 18,837 మంది విద్యార్థులు..36 పరీక్ష కేంద్రాలు

**తెలంగాణ వీణ...**

మే 22వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లాలో మొత్తం 18,837 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, వీరి కోసం మొత్తం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. జిల్లాలో మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 10,095 కాగా, ఒకేషనల్ విద్యార్థులు 1,420 మొదటి సంవత్సరం మొత్తం 11,515 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. రెండవ సంవత్సరం జనరల్ 6,456 మంది విద్యార్థులు, ఒకేషనల్ రెండవ సంవత్సరం 866 మంది విద్యార్థులుహాజరవుతారని తెలియజేశారు. కాగా మొత్తం రెండవ సంవత్సరం విద్యార్థులు జిల్లాలో 7,322 మంది హాజరు కానున్నారని తెలిపారు. మొత్తం 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ఒక ఎయిడెడ్ జూనియర్ కళాశాల, మూడు సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు, 3 మోడల్ జూనియర్ కళాశాలలు, 14 ప్రైవేటు జూనియర్ కళాశాలను పరీక్ష కేంద్రాలుగా కేటాయించామని జిల్లా ఇంటర్ విద్యాధికారి తెలియజేశారు.

**-సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు.....**

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పరీక్షల నిర్వహణకు జిల్లాలోని 36 పరీక్ష కేంద్రాలను ఎప్పటికప్పుడు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ కన్వీనర్ గా తాను, 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 6గురు సిటింగ్ స్కాడ్ లు, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు ఇద్దరు



తనిఖీలు చేస్తూ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు ఎలాంటి చీటీలు తీసుకొచ్చిన మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు అవుతాయని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బాగా చదువుకొని పరీక్షలకు హాజరుకావాలని జిల్లా ఇంటర్ విద్యార్థి శ్రీ తిరుమలపూడి రవికుమార్ సూచించారు.

జిల్లా పోలీసు యంతాంగం, రెవెన్యూ యంత్రాంగం, పోస్ట్ ఆఫీస్, విద్యుత్ శాఖ , వైద్య ఆరోగ్య శాఖ, ఆర్టీసీ అధికారుల సమన్వయంతో ఈ పరీక్షల నిర్వహణను సజావుగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని తెలియజేశారు.విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులను నడిపేందుకు ఏర్పాట్లూ చేస్తున్నారని ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు కృషి చేస్తున్నారని తెలియజేశారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రంలో ఆశా వర్కర్ లు, ఏఎన్ఎం ల ఆధ్వర్యంలో ఆరోగ్య సేవలు అందించడానికి ఏర్పాట్లు పూర్తి చేస్తారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు పరీక్షా కేంద్రాలను శుభ్రం చేయించడంతో పాటు మంచినీటి వసతులు కల్పించేందుకు ఏర్పాటు చేశారని అన్నారు. జిల్లా పోస్టల్ విభాగం, విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో అవసరమైన సేవలను వినియోగించుకుంటున్నామని తెలియజేశారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలు నెరవేరుస్తాం

**-సిపిఎం మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య**


**తెలంగాణ వీణ/దేవరకొండ:**

దేవరకొండ పట్టణం సిపిఎం కార్యాలయంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమవారం మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య విప్లవదీక్షకు చైతన్య స్ఫూర్తి కి సమ సమాజ నిర్మాణమే జీవిత లక్ష్యంగా జీవితాంతము కృషి చేసిన మహానేత ప్రజా శ్రేయస్ కొరకు నడిచిన నిరాడంబర గా తన కర్తవ్యాన్ని ని రవేర్చవారని నల్ల వెంకటయ్య అన్నారు. కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుడు ఎలా ఉండాలన్న దానికి ఉదాహరణ పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. మితావాదుల చీలికల తర్వాత తను నమ్మిన సిద్ధాంతంతో 1964 ఏర్పడిన సిపిఐ ఎం లోనే తుది శ్వాస వరకు



పుచ్చలపల్లి సుందరయ్య కొనసా గారనీ . ఆయన జన్మస్థలం నెల్లూరు జిల్లా అలగానిపాడులో భూస్వామ్య కుటుంబంలో 1913 మే 1న పుచ్చలపల్లి సుందరయ్య జన్మించారు. బాల్య దశ నుండే పోరాట పటిమను కనబరిచిన గొప్పయోధుడని వెంకటయ్య అన్నారు. మిలటరీ జోక్యంతో తలోగ్గక హైదరాబాద్ సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేసిన తర్వాత కమ్యూనిస్టులు తెలంగాణలో 10 లక్షల ఎకరాలు పేదలకు భూ పంపిణీ చేశారని తెలంగాణ పోరాటం తర్వాత కమ్యూనిస్టులు బలపడ్డారని అప్పటికి తెలంగాణ కమిటీకి సుందరయ్య నాయకత్వం వహించారని వెంకటయ్య అన్నారు. 1955 ఎన్నికల్లో కమ్యూనిస్టులకు మంచి ఫలితాలు రావడంతో సుందరయ్య ప్రజాప్రతినిదిగా ఎన్నికయి పార్లమెంటులోనూ శాసనసభలోను ప్రజా సమస్యలపై పోరాడేవారని వారని పార్లమెంటుకు కూడా ఆయన సైకిల్ పైన వెళ్లేవారని వెంకటయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఒ డపల్లి యాదగిరి బిజిలి లింగయ్య బి వెంకటయ్య ఎన్ రామస్వామి ఎండి రహీం ఎం పర్వత్ రెడ్డి పి జ్యోతి ఎన్ శ్రీను నరసింహ ఇక్బాల్ నరసింహ పి అంజయ్య శ్రీహర్ష రాహుల్ కే వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ గా నేను పోటీ చేస్తా అంటున్న రజనక ప్రవీణ్ కుమార్ .



**తెలంగాణ వీణ/ చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన రజనక ప్రవీణ్ కుమార్ నేను కరోనా సమయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టినాను. కరోనా వచ్చినప్పుడు రైతులకు చాలా విధాలుగా సహాయం చేసినా, మార్కెట్ కమిటీ ని అప్పుడు డెవలప్మెంట్ కూడా చేసినాను మరి ఇప్పుడు చాలా రోజుల నుండి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఖాళీగా ఉన్నందున పెద్దలు అయినా మైనంపల్లి హనుమంతరావు, మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి కొండా సురేఖ, దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, వీరు సీనియర్స్ జూనియర్స్ అని తేడా లేకుండా నాపై నమ్మకం ఉంచి నాకు పదవి ఇస్తే నేను అభివృద్ధి చేసి చూపిస్తా అని అంటున్న రజనక ప్రవీణ్ కుమార్.మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ కు మార్కెట్ కమిటీ మీద చాలా అనుభవం ఉన్నది కాబట్టి అతనికి ఈ పదవి ఇస్తే మరింత అభివృద్ధి చేస్తాడని గట్టి నమ్మకం అని మాకు మా కార్యకర్తలకు గట్టి నమ్మకం ఉన్నది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, భాగ్యరాజ్, రవీందర్,పాల్గొనడం జరిగినది

# జలమండలి అధికారులు తలుసుకుంటే వారికి అనుకూలంగా ఉన్న కాంట్రాక్టర్లకు నామినేషన్ పై పనులు



**తెలంగాణ వీణ/హైదరాబాద్**

హైదరాబాద్ జలమండలి ఆలియాబాద్ సెక్షన్ రిజర్వాయర్ ,డివిజన్ 8 లో 33ఇంచుల వాల్ పనిచేయడం లేదు అని ఈ రోజు కొన్ని ఎ రియాలో వాటర్ సప్లయి ఇవ్వలేదు 75 రౌండ్లు తిరిగే వాల్ , 33 రౌండ్ తిరుగుతున్న సప్లయి ఇవ్వకుండా సప్లై ఆపి ప్రజలకు ఇబ్బంది కలిగించారు కొన్ని ఏరియాలో నీళ్లు లేక ఇబ్బందులకు గురి అయ్యారు,ఉదయం చెడిపోతే సాయంత్రం వరకు రిపేర్ చేయించకుండా అధికారులు కాలయాపన చేశారు అధికారులు divission లో ఉన్న కాంట్రాక్టర్లకు చెప్పకుండా అధికారులకు నచ్చిన ఏజెన్సీ కి చెప్పి పని చేయిస్తున్నారు అని కాంట్రాక్టర్లు అంటున్నారు ఇలా చేయడం ఎంతవరకు కరెక్ట్ అని వాపోతున్నారు డివిజన్ లో ఉన్న కాంట్రాక్టర్లకు కాకుండా అధికారులకు అనుకూలంగా ఉన్న కాంట్రాక్టర్ లకు ఇవ్వడం లో పళ్ళు అనుమానాలు వ్యక్త పరుస్తున్నారు,కావున ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కాంట్రాక్టర్లు హైదరాబాద్ జలమండలి ఎండీ గారికి మరియు ఇడి గారికి మీడియా ద్వారా తెలుపుతున్నాం వీటి పై ఎంక్వైరీ చేయగలరు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తెలంగాణ వీణ /చేగుంట**

చేగుంట మండలం సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో పిహెచ్ఎస్ చైర్మన్ మ్యాకల పరమేష్, కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, చేగుంట మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాజీ చైర్మన్ వెంగల్ రావు అయిత పరంజ్యోతి, ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాస్,జనరల్ సెక్రెటరీ కాశబొయిన మహేష్, ఓబి సి అధ్యక్షులు అన్న అంజనేయులు,ఎస్సీ సెల్ అధ్యక్షుల స్టాలిన్ నర్సింలు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ నాయక్, సంద్రుకు శ్రీకాంత్, సాయి కుమార్ గౌడ్, నదీమ్, రాజు, ఆగం, స్వామి, గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఇంద్రమ్మ కమిటీ వివిధ హెూదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ వి.హనుమంతరావు




**తెలంగాణ వీణ,యాదాద్రి భువనగిరి జిల్లా...**

పీఏసీ ఎస్ చౌటుప్పల్ పి పి సి సెంటర్లు నేలపట్ల మరియు ఏఎంసి చౌటుప్పల సెంటర్లను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వి.హనుమంతరావు గారు సందర్శించారు. ఈ యొక్క కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు వేగవంతం చేయాలని తెలిపారు. సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి కొనుగోలు కేంద్రాలలో ఉన్న పలు సమస్యలు జిల్లా కలెక్టర్ గారికి తెలియజేశారు. ముఖ్యంగా రవాణా సమస్య ఎక్కువగా ఉన్నదని రైస్ మిల్లుల దగ్గర దిగుమతి రెండు నుంచి మూడు రోజులు పడుచున్నదని తెలిపారు. దానికి జిల్లా కలెక్టర్ గారు డీఎస్ఓ గారికి ఫోన్ ద్వారా రైస్ మిల్లర్ల దగ్గర దిగుమతి గురించి అడిగారు. దానికి డీఎస్ఓ గారు మిల్లర్ పూసల గోదాం తీసుకున్నారు.50 మంది అమాలీలు కూడా ఉన్నారు.రేపటి నుండి దిగుమతి త్వరగా జరుగుతుదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, తాసిల్దార్ హరికృష్ణ,ఏఈఓ శంకరయ్య, గిర్కంటి నిరంజన్ గౌడ్, ఢిల్లీ మాధవరెడ్డి, చిన్నం బాలరాజు,సంఘ సెక్రటరీ వై.రమేష్ రైతులు పాల్గొన్నారు.

## దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్యకు జోహార్లు

**గోశిక కరుణాకర్ సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి**




**తెలంగాణ వీణ,యాదాద్రి భువనగిరి జిల్లా...**

సాయుధ పోరాట యోధుడు మహామనిషి. దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత. ఆదర్శమూర్తి పుచ్చలపల్లి సుందరయ్య గారి వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఉద్యమ కేంద్రమైన భువనగిరి జిల్లా ఆఫీసు నందు పుచ్చలపల్లి సుందరయ్య గారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ తరఫున పాల్గొని నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భువనగిరి జిల్లా ఆఫీస్ నందు విప్లవోద్యమ లో అసువులు బాసిన త్యాగదనులను స్మరించుకుందాం. వారి ఆశయాలను పునరంకితమవుదాం. ఎర్ర జెండా వెలుగునీడ లో మహాప్రస్తావాన్ని కొనసాగిద్దాం. ఈ నేపథ్యంలోనే వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల కుటుంబాలకు. ఉద్యమంలో మరణించిన అమరవీరులకు. పార్టీ ప్రస్థానంలో శత్రుముకల చేతుల్లో హత్యకు గురైన వీర యోధుల కుటుంబాలు సమకాలిన విప్లవ మార్గంలో జిల్లా స్థాయిలో పనిచేస్తూ భౌతికంగా దూరమైన కామ్రేడ్స్ కుటుంబాలతో ఆత్మీయ సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు చౌటుప్పల మున్సిపల్ కమిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్. జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా. నాయకులు బండారు నరసింహ. బత్తుల దాసు. బొడ్డు అంజిరెడ్డి. అవ్వారీ గోవర్ధన్. తదితరులు పాల్గొనడం జరిగింది.

## బిడ్డను తీసుకెళ్తున్నాడని ఆగ్రహంతో భర్తపై దాడి

**తెలంగాణ వీణ,ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే రాజన్నపేట కిస్టు నాయక్ తండాకి చెందిన ధరావత్ స్వప్న (మమత) విజయవాడకు చెందిన సిద్ధి నాగార్జున రెడ్డితో గత కొన్ని ఏళ్ల క్రితం ప్రేమించుకొని ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి ఒక బిడ్డ అలేఖ్య జన్మించింది. నాగార్జున మేస్త్రి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కాగ వారి మధ్య తరచు గొడవలు జరిగేవి గత మూడు నెలల నుండి వారు వేరువేరుగా జీవనం సాగిస్తున్నారు. సోమవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని నాగార్జున తన భార్యా వద్దకు వెళ్లి తన బిడ్డ అలేఖ్య ను ఇచ్చేయమని భార్య వద్ద తీసుకునే ప్రయత్నం చేశాడు. బిడ్డను తీసుకెళ్ళవద్దని భర్త నాగార్జును రోడ్డుపై చితక బాధింది. నాగార్జున రోదిస్తూ నా బిడ్డను నాకు ఇవ్వండి నేను పోషించుకుంటానని, బిడ్డను ఇస్తే గాని ఇక్కడి నుంచి కదలేది లేదని రోడ్డుపై భీష్మించుకొని కూర్చున్నాడు.

## భూమిలో కరిగిపోయే సంచులను ప్రోత్సహించాలి





**-బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారేత్ విన్ ఓవెన్**

**-రమణి ఇండస్ట్రీస్ తన ఉత్పత్తులు అద్భుతం**

**తెలంగాణ వీణ,యాదాద్రి భువనగిరి జిల్లా..**






పర్యావరణాన్ని రక్షించేందుకు రమణి ఇండస్ట్రీస్ లో ఉత్పత్తి చేస్తున్న భూమిలో కరిగిపోయే సంచుల తయారీ ప్రశంసనీయమని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారేత్ విన్ ఓవెన్ అన్నారు. ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా మట్టిలో కరిగిపోయే సంచులను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం హరిత పారిశ్రామిక పార్కులోని రమణి బయో కాంపోస్టికా పరిశ్రమను ఆయన సోమవారం సందర్శించారు. డి ఆర్ డి ఓ శాస్త్రవేత్తలు అందించిన సాంకేతిక సహకారంతో రమణి, డాక్టర్ ప్రసాదులు నెలకొల్పిన రమణి ఇండస్ట్రీస్ లో బయో డి గ్రేడబుల్ సంచులను తయారు చేసే ప్రక్రియను ఆయన పరిశీలించారు. మొక్కజొన్న పొట్టుతో తయారయ్యే గ్రాన్యూల్స్ ను ఉపయోగించి వివిధ రకాల క్యారీ బ్యాగులను, రైతులు ఉపయోగించే మల్చింగ్ షీట్లను తయారు చేసే యంత్రాలను, వాటి నుంచి తయారుచేసిన సంచులను, ఆ సంచులపై సంస్థల పేర్లను ముద్రించే పద్ధతిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. వ్యాపారం కోసం కాకుండా సమాజానికి పర్యావరణానికి తమ వంతుగా కృషి చేయాలని సంకల్పంతో ఈ పరిశ్రమను స్థాపించామని రమణి డాక్టర్ ప్రసాదులు బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ కు వివరించారు. ఈ సంచులను ఉపయోగించి భూమిలో ఎక్కడ పడవేసిన 90 రోజులలో అవి మట్టిలో భూమికి ఎరువుగా ఉపయోగపడతాయని వివరించారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో తాము స్వయం ఉపాధి పొందడంతో పాటు ఈ ప్రాంతంలోని కొంతమందికి పని కల్పించగలుగుతున్నామని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ కు వివరించారు. బయో డిగ్రేడబుల్ ఉత్పత్తులను ప్రోత్సహించి తమకు సహకారం అందించాలని కోరారు.పర్యావరణ రక్షణ అందరి బాధ్యత బి బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారేత్ విన్ ఓవెన్ రమణి ఇండస్ట్రీస్ లో తయారవుతున్న బయో డీ గ్రేడబుల్ సంచులను ప్రోత్సహించాల్సిన, ఎగుమతి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను విరివిగా వాడుకుని పడవేస్తే అవి భూమిలో కరగడానికి వందల సంవత్సరాలు పడుతుందని పర్యావరణానికి ఎంతో నష్టం జరుగుతుందని వివరించారు. వాటికి ప్రత్యామ్నాయంగా కొన్ని రోజుల్లోనే భూమిలో కరిగిపోయే ఇలాంటి బయో డి గ్రేడబుల్ బ్యాగులు ఉత్పత్తి, వినియోగం జరగాలన్నారు. సామాజిక సేవా దృక్పథంతో బయోడిగ్రేడబుల్ బ్యాగుల తయారీ పరిశ్రమను నెలకొల్పిన రమణి డాక్టర్ ప్రసాద్ లను ఆయన అభినందించారు. వీటి మార్కెటింగ్ కు ఎగుమతులకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. టిఫ్ కార్యాలయానికి వెళ్లి హరిత పారిశ్రామిక పార్కు విశేషాలను తెలుసుకున్నారు. టిఫ్ మేనేజర్ శ్రీకాంత్ హరిత పారిశ్రామిక పార్కు ప్రగతిని వివరించారు.

## చింతపల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎం రామ్మూర్తి



**తెలంగాణ వీణ,చింతపల్లి..**

నల్గొండ జిల్లా చింతపల్లి మండలం నూతన ఎస్ఐ గా ఎం రామ్మూర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. మండలంలో గంజాయి, బెట్టింగ్, నాటు సారా, ఇల్లీగల్ దందాలు ఎవరు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## సభ ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు.




**తెలంగాణ వీణ, మంచిర్యాల జిల్లా...**

భీమారం మండల కేంద్రంలో మంగళవారం ఉదయం 10 గంటలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ కలదు. ఈ సభను భీమారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నారు. ఈ సభ వేదిక పనులను డిసిపి భాస్కర్,ఆర్డీవో శ్రీనివాసరావు, ఏసీపి వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో సదానందం,ఎంపీఓ సతీష్ రెడ్డి, ఎంపీడీవో మధుసూదన్, జైపూర్ మండల ఎమ్మార్వో వనజ రెడ్డి పలు శాఖల అధికారులు పరిశీలించారు.

## ఘనంగా పదవి విరమణ పొందిన అధికారికి సన్మానం



**తెలంగాణ వీణ,సిద్దిపేట...**

అక్కన్నపేట మండలం రామవరం గ్రామానికి చెందిన ఎడబోయిన జైపాల్ రెడ్డి తెలంగాణ వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గా పనిచేసి పదవి ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు సోమవారం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ అభివృద్ధి విషయంలో కీలక పాత్ర పోషిస్తూ చాలా సేవలు చేశారని, ఇలాంటి వ్యక్తి మా గ్రామంలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నామని గ్రామస్తులు తెలియజేశారు. గ్రామం మీద ఉన్న మక్కువతో గ్రామ పెద్దలకు దిశానిర్దేశాన్నిస్తూ గ్రామ అభివృద్ధిలో ప్రత్యేక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి మంచి మనసున్న వ్యక్తి గ్రామంలో ఉండడాన్ని అదృష్టంగా భావిస్తూ జైపాల్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడబోయిన మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు సాదు ప్రతాప్ రెడ్డి, గజ్జెల వీరాస్వామి, పొన్న గంగాధర్, నరసింహ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్, ప్రసాద్, యాదగిరి లింగాల చందు ల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి నూతన ఎస్ ఐ గా అజ్మీర రమేష్ బాధ్యతలు

**తెలంగాణ వీణ...**



కొండమల్లేపల్లి అధికారం ప్రతినిధి పసుపులేటి శేఖర్ మే 19 కొండమల్లేపల్లి పట్టణ నూతన ఎస్సై అజ్మీర రమేష్ సోమవారం రోజు బాధ్యతలు స్వీకరించారు ఇంతకుముందు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై ముత్యాల రామ్మూర్తి బదిలీపై చింతపల్లికి వెళ్లారు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై అజ్మీర రమేష్ కు పలువురు శు భాకాంక్షలు తెలియజేశారు

# బిజినెస్

## పసిడి ప్రియులకు గుడ్ న్యూస్.. మళ్లీ తగ్గిన బంగారం ధరలు

**తెలంగాణవీణ, బిజినెస్**

పసిడి ప్రియులకు గుడ్ న్యూస్. మే 19, 2025 నాటికి భారతదేశంలో బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. గత కొన్ని రోజులుగా వీటి రేట్లు తగ్గుతుండటం విశేషం. రెండు వారాల క్రితం 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర 98 వేల స్థాయిలో ఉండగా, ప్రస్తుతం మాత్రం 95 వేలకు వచ్చేసింది. ఈ నేపథ్యంలో గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం మే 19, 2025 ఉదయం 6.30 గంటల నాటికి హైదరాబాద్‌లో 24 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ.95,120గా నమోదైంది. ఇక 22 క్యారెట్ గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 87,190గా కలదు. ఇదే సమయంలో దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ.95,270 కాగా, 22 క్యారెట్ పుత్తడి ధర 10 గ్రాములకు రూ. 87,340గా ఉంది.

**వెండి రేట్లు ఎలా ఉన్నాయంటే..**

ఇక వెండి ధరల విషయానికి వస్తే ఇవి కూడా తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో హైదరాబాద్,



విజయవాడ, చెన్నైలో కేజీ వెండి ధర నిన్నటితో పోల్చితే రూ.100 తగ్గిపోయి రూ.106,900 స్థాయికి చేరుకుంది. ఇక ఢిల్లీలో కిలో వెండి రేటు రూ.96,900 కాగా, బెంగళూరు, పూణే, వడోదరా, ముంబై ప్రాంతాల్లో కూడా రూ.96,900 స్థాయిలోనే ఉంది.


**గోల్డ్ స్వచ్ఛత గురించి తెలుసా..**

24 క్యారెట్ల బంగారాన్ని అత్యంత స్వచ్ఛమైనదిగా పరిగణిస్తారు. స్వచ్ఛమైన బంగారం లేదా 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. బంగారు నాణేలు, కడ్డీలను తయారు చేయడానికి 24 క్యారెట్ల బంగారాన్ని ఉపయోగిస్తారు. ఆభరణాల తయారీకి 22 క్యారెట్ల బంగారం ఉపయోగిస్తారు. దీనిలో రెండు వంతుల వెండి, నికెల్ లేదా ఏదైనా ఇతర లోహం కలిపి ఆభరణాలు తయారు చేస్తారు. ఇతర లోహాలను కలపడం వల్ల బంగారం గట్టిపడి, ఆభరణాలకు అనుకూలంగా ఉంటుంది. 22 క్యారెట్ల బంగారం 91.67 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది.

**ఈ కారణాలతో బంగారం ధరలు..**

వివిధ కారణాల వల్ల బంగారం ధర హెచ్చుతగ్గులకు లోనవుతుంది. ప్రపంచవ్యాప్తంగా బంగారం డిమాండ్, మారకపు రేటు హెచ్చుతగ్గులు, ప్రస్తుత వడ్డీ రేట్లు సహా బంగారు వ్యాపారాన్ని నియంత్రించే ప్రభుత్వ నిబంధనలు కూడా ఉంటాయి. దీంతోపాటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇతర కరెన్సీలతో పోలిస్తే US డాలర్ బలం వంటి అంతర్జాతీయ సంఘటనలు కూడా భారత మార్కెట్లో బంగారం ధరలను గణనీయంగా ప్రభావితం చేస్తాయి.

## స్టాక్ మార్కెట్లకు నష్టాలు.. 25 వేల దిగువకు నిఫ్టీ





**తెలంగాణవీణ, బిజినెస్**

ఐటీ షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తడంతో దేశీయ సూచీలు నష్టాలను నమోదు చేశాయి. ఇటీవల మార్కెట్లు వరుసగా లాభాలను ఆర్జిస్తుండడంతో మదుపర్లు ఈ రోజు లాభాల స్వీకరణకు దిగారు. అలాగే అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు కూడా మార్కెట్లకు నెగిటివ్‌గా మారాయి. అమెరికా ప్రభుత్వ క్రెడిట్ రేటింగ్ తగ్గడంతో ఐటీ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మళ్లీ 25 వేల దిగువకు వచ్చింది.గత శుక్రవారం ముగింపు (82, 330)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభనష్టాలతో దోబూచులాడింది. మధ్యాహ్నం తర్వాత నష్టాల్లోకి జారుకుంది. 81, 964 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరింది. సోమవారం సెన్సెక్స్ 81, 964–82, 424 శ్రేణి మధ్యలో కదలాడింది. చివరకు 271 పాయింట్ల నష్టంతో 82,059 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 74 పాయింట్ల నష్టంతో 24, 945 వద్ద రోజును ముగించింది.సెన్సెక్స్‌లో డెలివరీ, దివీస్ ల్యాబ్స్, సీఈఎస్‌సీ, అస్ట్రాల్ లిమిటెడ్ షేర్లు లాభాల్లో ముగిశాయి. వొడాఫోన్ ఐడియా, జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్, ఎటర్నల్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 44 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 65 పాయింట్ల లాభాన్ని ఆర్జించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.40గా ఉంది.

## ఎఫ్‌డీ ఆశలకు బ్రేక్.. రెండోసారి కోత పెట్టిన ఎస్‌బీఐ

**తెలంగాణవీణ, బిజినెస్**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కస్టమర్లకు మరోసారి షాక్ ఇచ్చింది. బ్యాంక్ ఇటీవల ఫిక్స్‌డ్ డిపాజిట్ల (FD) పై వడ్డీ రేట్లను తగ్గించింది. ఇది కస్టమర్లకు ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఈ క్రమంలో SBI అన్ని కాలపరిమితి గల FD రేట్లను 20 బేసిస్ పాయింట్లు (bps) తగ్గించింది. ఈ నిర్ణయం సామాన్య ప్రజలతో పాటు సీనియర్ సిటిజన్ల డిపాజిట్లపై కూడా ప్రభావం చూపిస్తుంది. SBI వెబ్‌సైట్ ప్రకారం ఈ వడ్డీ రేట్ల కోత చివరిసారిగా ఏప్రిల్ 15, 2025న జరిగింది. అంటే, కేవలం ఒక నెల వ్యవధిలోనే బ్యాంక్ మరోసారి వడ్డీ రేట్లను




తగ్గించడం విశేషం.తగ్గింపు కారణంగా.. ఈ వడ్డీ రేట్ల తగ్గింపుతో SBI FD లో పెట్టుబడులు పెట్టే కస్టమర్లు ఇప్పుడు తక్కువ వడ్డీని పొందనున్నారు. ఉదాహరణకు, 1 నుంచి 2 సంవత్సరాల కాలపరిమితి గల FD లపై వడ్డీ రేట్లు 6.75% నుంచి 6.55%కి తగ్గాయి. అలాగే, 2 నుంచి 3 సంవత్సరాల FD లపై వడ్డీ రేట్లు 6.75% నుంచి 6.55%కి తగ్గించారు. సీనియర్ సిటిజన్లకు అందించే ప్రత్యేక రేట్లు కూడా ఈ కోతకు గురైంది. ఇది వీరి ఆర్థిక భద్రతను ప్రభావితం చేస్తుంది. ఈ వడ్డీ రేట్ల తగ్గింపు కారణంగా SBI కస్టమర్లు ఇతర బ్యాంకుల FD లపై ఫోకస్ చేసే అవకాశం ఉంది. ఎందుకంటే కొన్ని ప్రైవేట్ బ్యాంకులు ఇంకా మంచి వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. ఈ పరిస్థితి, బ్యాంకింగ్ రంగంలో పోటీని మరింత పెంచుతుంది.

## ప్లే ఆఫ్స్ కింగ్ ‘అయ్యర్’.. ఐపీఎల్ చరిత్రలో తొలి కెప్టెన్‌గా రికార్డు..!

**తెలంగాణవీణ, క్రీడలు :**

ఐపీఎల్‌లో అత్యుత్తమ ఆటతోనే కాదు కెప్టెన్సీతోనూ రికార్డు బద్దలు కొడుతున్నాడు శ్రేయాస్ అయ్యర్ . నిరుడు కోల్‌కతా రైడర్స్ ను ఛాంపియన్‌గా నిలిపిన అయ్యర్.. ఈసారి పంజాబ్ కింగ్స్ ను టైటిల్‌కు మరింత చేరువ చేశాడు. అతడి సారథ్యంలో అదరగొడుతున్న పంజాబ్ ప్లే ఆఫ్స్‌కు దూసుకెళ్లింది. దాంతో, ఐపీఎల్ చరిత్రలోనే మూడు జట్లను ప్లే ఆఫ్స్ తీసుకెళ్లిన తొలి కెప్టెన్‌గా శ్రేయాస్ రికార్డు సృష్టించాడు. సారథిగా అతడు నాలుగు సీజన్లలో ప్లే ఆఫ్స్ ఆడనున్న సారథి కూడా అతడే కావడం విశేషం.పొట్టి ఫార్మాట్‌లో పరుగుల వరద పారిస్తున్న అయ్యర్.. ఐపీఎల్ కెప్టెన్‌గానూ విజయవంతం అయ్యాడు. 2019లో ఢిల్లీ క్యాపిటల్స్ సారథిగా వ్యవహరించిన అతడు జట్టును ప్లే ఆఫ్స్ చేర్చాడు. ఆ తర్వాత సీజన్‌లోనూ తన నాయకత్వ పటిమతో ఆకట్టుకున్న అయ్యర్ ఢిల్లీని ప్లే ఆఫ్స్ తీసుకెళ్లాడు. 17వ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ పగ్గాలు అందుకున్న అయ్యర్.. తన మార్క్ కెప్టెన్సీతో జట్టును గెలుపు తోవలో నడిపాడు. లీగ్ దశలో అన్ని జట్లకు



షాకిస్తూ కోల్‌కతా ప్లే ఆఫ్స్‌కు దూసుకెళ్లింది.నాకౌట్ పోరులోనూ అదే జోరు చూపించిన అయ్యర్ బృందం మూడోసారి ఐపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకుంది. అయితే.. కోల్‌కతా టైటిల్ క్రెడిట్ అంతా మెంటార్ గౌతం గంభీర్ కు వెళ్లడంతో చిన్నబుచ్చుకున్న అయ్యర్.. జట్టుతో కొనసాగేందుకు అభ్యంతరం తెలిపి మెగా వేలానికి వచ్చాడు. యూఏఈలో జరిగిన ఆక్షన్‌లో ఈ యంగ్‌స్టర్ అందరూ ఊహించినట్టే రికార్డు ధర పలికాడు. నాయకుడిగా అతడి అనుభవం తమ జట్టుకు పనికొస్తుందనుకున్న పంజాబ్ రూ.26.75 కోట్లు చెల్లించి మరీ అయ్యర్‌ను దక్కించుకుంది.

**కెప్టెన్ ఇన్నింగ్స్‌లతో..**

ఐపీఎల్ ఆరంభం నుంచి టైటిల్ కోసం నిరీక్షిస్తున్న పంజాబ్ కింగ్స్ 2014లో ఫైనల్ ఆడింది. అయితే.. భారీ ఛేదనలో కోల్‌కతా నైట్ రైడర్స్ 3 వికెట్ల తేడాతో గెలుపొంది రెండోసారి ఛాంపియన్ అయింది. అప్పట్నుంచీ లీగ్ దశలోనే వెనుదిరుగుతున్న పంజాబ్ రాత మార్చేందుకు సిద్ధమయ్యారు అయ్యర్, కోచ్ రికీ పాంటింగ్ . ఈ ఇద్దరి ఆధ్వర్యంలో పంజాబ్ సమిష్టిగా రాణిస్తూ ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది.అయ్యర్ సైతం కెప్టెన్ ఇన్నింగ్స్‌లతో అలరిస్తూ జట్టులో ఆత్మవిశ్వాసాన్ని నింపాడు.12 మ్యాచుల్లో 174.69 స్ట్రయిక్ రేటుతో 435 రన్స్ కొట్టాడు. మే 18న రాజస్థాన్ రాయల్స్‌పై 10 పరుగుల విజయంతో పంజాబ్ ప్లే ఆఫ్స్‌కు చేరువైంది. అయితే.. ఆదివారం డబుల్ హెడర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై గుజరాత్ టైటాన్స్ 10 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ఒకే దెబ్బకు మూడు పిట్టలు అన్నట్టు గిల్ బృంద, అయ్యర్ సేనతో పాటు ఆర్సీబీ కూడా ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టింది. లీగ్ దశ చివరి రెండు మ్యాచుల్లో పంజాబ్ మే 24న ఢిల్లీతో, మే 26న ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది.

## ఎట్టకేలకు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు విజయం


ప్లే ఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలంటే గెలవాల్సిన మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ పరాజయం పాలైంది. ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. వరుస పరాజయాలతో సతమతమవుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎట్టకేలకు ఓ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. భారీ స్కోరును కేవలం నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. లఖ్‌నవూ ప్లే ఆఫ్స్ ఆశలపై నీళ్లు చల్లింది. లఖ్‌నవూలోని ఏకనా స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్లు తలపడ్డాయి.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో లఖ్‌నవూ టీమ్ బ్యాటింగ్‌కు దిగింది. సన్‌రైజర్స్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న లఖ్‌నవూ ఓపెనర్లు



మిచెల్ మార్ష్ (65), మార్‌క్రమ్ (61) బౌండరీల వర్షం కురిపించారు. ఇద్దరూ తొలి వికెట్‌కు 115 పరుగులు జోడించారు.మార్ష్ అవుటైన తర్వాత క్రీజులోకి వచ్చిన రిషభ్ పంత్ (7) మరోసారి విఫలమయ్యాడు. ఆ తర్వాత వచ్చిన నికోలస్ పూరన్ (45) మరోసారి కీలక పరుగులు చేశాడు. దీంతో లఖ్‌నవూ టీమ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ బౌలర్లలో ఎషాన్ మలింగ రెండు వికెట్లు దక్కించుకున్నాడు. హర్ష్ దూబే, హర్షల్ పటేల్, నితీష్ ఒక్కో వికెట్ తీశారు.లఖ్‌నవూ నిర్దేశించిన 206 పరుగుల లక్ష్యాన్ని సన్‌రైజర్స్ సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (59) హాఫ్ సెంచరీ చేసి ఛేజింగ్‌లో కీలక పాత్ర పోషించాడు. అలాగే ఇషాన్ కిషన్ (35), హెన్రిచ్ క్లాసెన్ (47), కమిందు మెండిస్ (32) కీలక రన్స్ చేశారు. దీంతో సన్‌రైజర్స్ టీమ్ 18.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. లఖ్‌నవూ బౌలర్లలో దిగ్వేష్ రాఠీ రెండు వికెట్లు తీశాడు. రోర్క్, శార్దూల్ ఠాకూర్ ఒక్కో వికెట్ పడగట్టారు. ఈ పరాజయంతో ఈ టోర్నీ ప్లే ఆఫ్స్ రేసు నుంచి లఖ్‌నవూ నిష్క్రమించింది.

# స్పోర్ట్స్

## పీఓకేలో పేరెంట్స్.. ‘ఆపరేషన్ సిందూర్’తో ఎంతో భయపడ్డాను..!




**తెలంగాణవీణ, క్రీడలు :**

ఐపీఎల్‌లో 18 సీజన్ తదుపరి మ్యాచ్‌లకు దూరమయ్యాడు కోల్‌కతా స్పిన్ ఆల్‌రౌండర్ మోయిన్ అలీ . కుటుంబసభ్యులకు అనారోగ్యం కారణంగా తిరిగి భారత్‌కు రావడం లేదని చెప్పిన అలీ.. సోమవారం షాకింగ్ విషయాలు పంచుకున్నాడు. భారత సైన్యం చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ సమయంలో తన తల్లిదండ్రులు పాక్ ఆక్రమిత కశ్మీర్ లో ఉన్నారని తెలిపాడు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ వాళ్లకు ఏమైనా అవుతుందేమోనని చాలా భయపడ్డానని అలీ వెల్లడించాడు.ఐపీఎల్ మధ్యలోనే స్వదేశం వెళ్లిన మోయిన్ అలీ సోమవారం బియర్ బిఫోర్ వికెట్ పాడ్‌కాస్ట్ షోలో మాట్లాడాడు. ‘భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతల సమయంలో మా తల్లిదండ్రులు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నారు. వాళ్లు ఒక గంటలో తిరిగి వస్తారు అనుకుండగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది. దాంతో, అమ్మానాన్న గురించి నేను కంగారుపడ్డానుదేవుడి దయవల్ల వాళ్లు సురక్షితంగా విమానం పట్టుకొని ఇంగ్లండ్ వచ్చేశారు. వాళ్లు క్షేమంగా వచ్చాక ఊపిరి పీల్చుకున్నాను’ అని అలీ వివరించాడు. ఐపీఎల్ వాయిదా పడడానికి ముందే తాను స్వదేశం వెళ్లాలని నిర్ణయించుకున్నాని ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ ఈ సందర్భంగా చెప్పాడు.

**నిజం చెప్పాలంటే..**

‘ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల కారణంగా మే8న లీగ్ వాయిదా పడింది. నిజం చెప్పాలంటే అంతకంటే ముందే నేను ఇంగ్లండ్ వెళ్లేందుకు సిద్ధమయ్యాను. ఆ సమయంలో నేను, నా కుటుంబసభ్యులు సురక్షితంగా ఉండడమే ప్రధానం అనిపించింది. పైగా అదే టైమ్‌లో నా ఆరోగ్యం కూడా దెబ్బతిన్నది. వైరల్ ఫీవర్ కారణంగా ఒకటి రెండు మ్యాచ్‌లకు దూరమయ్యాను. ప్రస్తుతం కోలుకున్నాను’ అని అలీ ఐపీఎల్‌కు దూరమవ్వాల్సి వచ్చిన పరిస్థితులను పాడ్‌కాస్ట్ షో వేదికగా అభిమానులతో పంచుకున్నాడు. 18వ ఎడిషన్‌లో తీవ్రంగా నిరాశపరిచిన అలీ..6 మ్యాచుల్లో 6 వికెట్లు తీశాడంతే.




# రెడ్ కలర్ చీరలో గ్లామర్‌తో ఊరిస్తున్న కీర్తి సురేష్

**తెలంగాణవీణ, సినిమా :**
అందాల చిన్నది కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పినా తక్కువే, అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. నేను శైలజా సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది ఈ అమ్మడు, మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ తెచ్చుకుంది.తర్వాత నాని సరసన నేను లోకల్ మూవీలో నటించి మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ సినిమా తర్వాత కీర్తికి వరసగా ఆఫర్స్ రావడంతో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ వరస సినిమాలు, బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకొని స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది.దసరా మూవీతో పాన్ ఇండి క్రేజ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ, మహానటితో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడు మంచి గుర్తింపు సంపాదించుకుంది.ఇక ఇటీవలే తన చిన్ననాటి స్నేహితుడిని వివాహం చేసుకున్న ఈ నటి, ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫొటోలు షేర్ చేస్తుంది. తాజాగా ఈ చిన్నది రెడ్ కలర్ చీరలో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకుంది.ఎరుపు రంగు చీరలో తన గ్లామర్‌తో కుర్రకారును ఆగం చేస్తుంది. అంతే కాకుండా సోఫాపై కూర్చొని తన అందంతో అందరినీ మాయ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# హెబ్బా.. బంజారా డ్రెస్‌లో అదిరింది అబ్బా!

**తెలంగాణవీణ, సినిమా :**
అందాల బ్యూటీ టాలీవుడ్ యంగ్ హీరోయిన్ హెబ్బా పటేల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తన గ్లామర్‌తో ఎప్పటికప్పుడు కుర్రకారు మనసు దోచేస్తుంటుంది ఈ ముద్దుగుమ్మ. తన అందాలతో యూత్ ను మాయ చేస్తూ.. తాజాగా ఈ చిన్నది ఫొటోలకు ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి. మరి మీరు కూడా చూసేయండి.టాలీవుడ్ గ్లామర్ బ్యూటీ హెబ్బా పటేల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. అలా ఎలా అనే సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగు పె ట్టిన ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే తన నటనతో అందరినీ ఆకట్టుకుంది.ర్వాత కుమారి 21 ఎఫ్ సినిమాతో తన గ్లామర్‌తో కుర్రాకుకు నిద్రలేకుండా చేసింది. అంతే కాకుండా యూత్ కలల రాణిగా మారిపోయింది ఈ బ్యూటీ. అంతలా తన అందంతో మాయచేసింది. ఇక ఈ మూవీ తర్వాత హెబ్బాకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి.నాన్న నేను నా బాయ్ ఫ్రెండ్స్, ఎక్కడికి పోతావు చిన్నవాడా, ఈడో రకం, వాడో రకం, ఏంజిల్,24 కిస్సెస్, మిస్టర్ వంటి చాలా సినిమాల్లో నటించి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. కానీ ఈ సినిమాలు ఈ బ్యూ టీకి అంత హైప్ ఇవ్వలేకపో యాయి.తర్వా త నటించిన ఓదెల రైల్వేస్టేషన్ సినిమాతో మరోసారి తెలుగు అభిమానుల మనసు గెలుచుకుంది ఈ ముద్దుగుమ్మ.దీంతో ఓదెల రైల్వేస్టేషన్ 2లో కూడా ఈ బ్యూటీ నటించే ఛాన్స్ అందుకుంది. ఈ మూవీ రీసెంట్‌గా విడుదలై మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ మూవీతో మరోసారి తన అభిమానుల మన్ననలు పొందింది హెబ్బా.ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు అందరూ ఫిదా అయిపోయారు.ఇక ఎప్పుడూ సోష ల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజా తన ఇన్ స్టాలో లేటెస్ట్ ఫొటోస్ షేర్ చేసింది. అందులో బంజారా డ్రెస్‌లో తన నడుము అందాలను చూపిస్తూ..గ్లామర్ ట్రీట్ ఇచ్చింది హెబ్బా పటేల్. ప్రస్తుతం ఈ ఫొటోస్ సో షల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.





# త్వరలోనే పెళ్లిపీటలెక్కనున్న విశాల్..

**– పెళ్లి కూతురు టాలీవుడ్ హీరోయినే..!**

**తెలంగాణవీణ, సినిమా :**
ప్రముఖ నటుడు విశాల్ త్వరలో పెళ్లిపీటలెక్కనున్నాడు. ప్రస్తుతం ఆయన పెళ్లి టాపిక్ టాలీవుడ్‌తో పాటు కోలీవుడ్‌లోనూ సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పెళ్లి వార్తలను విశాల్ సైతం ధ్రువీకరించిన విషయం తెలిసిందే. తాజాగా నటుడు చూసుకోబోది ప్రముఖ హీరోయిన్ సాయి ధన్సికనేనని సమాచారం. గత కొంతకాలంగా ఇద్దరు ప్రేమలో ఉన్నారని.. పెళ్లికి ఇటీవల రెండు కుటుంబాలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తున్నది. త్వరలోనే వివాహబంధంతో ఒక్కటి కాబోతున్నట్లుగా వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటి వరకు విశాల్ గానీ, ధన్సిక కానీ స్పందించలేదు.ఇదిలా ఉండగా.. ఇటీవల నడిగర్ సంఘం భవన నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో విశాల్ మీడియాతో మాట్లాడారు. క్రమంలో పెళ్లిపై ప్రశ్నించగా.. ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. త్వరలో పెళ్లి చేసుకోబోతున్నానని.. జీవిత భాగస్వామిని సైతం గుర్తించానని.. పెళ్లి విషయంలో చర్చలు జరుగుతున్నట్లు విశాల్ తెలిపాడు. ఇది ప్రేమ పెళ్లేనని.. త్వరలోనే మరిన్ని వివరాలు ప్రకటించనున్నట్లు తెలిపాడు. గతంలో నడిగర్ సంఘం భవన నిర్మాణం పూర్తయిన తర్వాత పెళ్లి చేసుకుంటానని విశాల్ ప్రకటించిన విషయం విధితమే. ఇచ్చిన మాట ప్రకారం భవన నిర్మాణం పూర్తి కావడంతో పెళ్లికి రెడీ అయ్యారు. ఇక విశాల్ పెళ్లి వార్తలు కొత్తేం కాదు. గతంలో పలువురు హీరోయిన్లను పెళ్లి చేసుకోబోతున్నట్లుగా వార్తలు వచ్చాయి.వరలక్ష్మి శరత్ కుమార్, అభినయను పెళ్లి చేసుకుంటారని వార్తలు వచ్చినా అవేవి నిజం కాలేదు. వాస్తవానికి విశాల్‌కు గతంలో హైదరాబాద్‌కి చెందిన అనీషా అనే అమ్మాయితో పెళ్లి జరగాల్సి ఉన్నా ఎందుకో రద్దు చేసుకున్నారు

# ఓటీటీలో హిట్3 మూవీ స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్!


**తెలంగాణవీణ, సినిమా :**




న్యాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా హిట్-3: ది థర్డ్ కేస్. శైలేష్ కొలను తెరకెక్కించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ లో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించింది. వాల్‌పోస్టర్ సినిమా, యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రశాంతి త్రిపిర్నేని, నానిలు హిట్ 3 చిత్రాన్ని నిర్మించారు. రిలీజ్ కు ముందే పోస్టర్స్, టీజర్లు, ట్రైలర్ ఓ రేంజ్ లో ఉండడం, ప్రమోషన్లు గట్టిగా నిర్వహించడంతో హిట్-3 అంచనాలు అమాంతం పెరిగిపోయాయి.. అందుకు తగ్గట్టుగానే మేడే కానుకగా ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. నాని గత సినిమాలతో పోల్చితే ఇందులో రక్త పాతం, హింస ఎక్కువైందని విమర్శలు వచ్చాయి. అయినా ఆడియెన్స్ కు హిట్-3 సినిమా బాగా ఎక్కేసింది. ఇప్పటికే ఈ సినిమా కలెక్షన్లు వంద కోట్లు దాటేశాయి. అలాగే రిలీజై మూడు వారాలు గడిచినా చాలా చోట్ల ఈ సినిమా థియేటర్లలో ప్రదర్శితమవుతోంది. అదే సమయంలో హిట్-3 సినిమా ఓటీటీ రిలీజ్ పై ఆసక్తికర వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే హిట్-3 మూవీ ఓటీటీ డేట్ లాక్ అయిందని ప్రచారం జరుగుతోంది. హిట్-3 సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ఓటీటీ దిగ్గజ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుందని తెలుస్తోంది. ఇందుకోసం రూ. 50 కోట్లకు పైగానే చిత్ర బృందానికి చెల్లించినట్లు సమాచారం. థియేటర్‌లో రిలీజైన ఐదు వారాల తర్వాత హిట్-3 సినిమాను ఓటీటీలో స్ట్రీమింగ్ చేయాలని ఒప్పందం కూడా జరిగినట్లు సమాచారం.ఈ లెక్కన మే చివరి వారం లేదంటే జూన్ 5న హిట్ -3 సినిమా ఓటీటీలోకి రావొచ్చని తెలుస్తోంది. త్వరలోనే దీనిపై ఒక అధికారిక ప్రకటన కూడా వెలువడనున్నట్లు తెలుస్తోంది. నాని సినిమాతో పాటు మరో హీరో సూర్య నటించిన 'రెట్రో' కూడా కాస్త దాదాపు ఇదే తేదీకే ఓటీటీ స్ట్రీమింగ్ కు రావొచ్చని తెలుస్తోంది. హిట్- 3 సినిమాలో సూర్య శ్రీనివాస్, రావు రమేష్, సముద్ర ఖని, కోమలి ప్రసాద్, నెపోలియన్, రవీంద్ర విజయ్, ప్రతీక్ బబ్బర్, టిస్కా చోప్రా తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. అలాగే అడివిశేష్ తదితర స్టార్ హీరోలు క్యామియో రోల్స్ లో కనిపించారు. ఈ సినిమాకు మిక్కీ జే. మేయర్ స్వరాలు సమకూర్చాడు.

# డబ్బింగ్ పూర్తవ్వగానే యాక్షన్

**తెలంగాణవీణ, సినిమా :**



ఫారిన్ ట్రిప్ ముగించుకొని ఇటీవలే ఇంటికి చేరుకున్నారు ప్రభాస్. అడుగుపెట్టి పెట్టగానే.. 'ది రాజాసాబ్' డబ్బింగ్ పనుల్లో బిజీ అయిపోయారాయన. ప్రభాస్ డబ్బింగ్ పార్ట్ ఈ వారంలో పూర్తవుతుందని 'ది రాజాసాబ్' వర్గాలు చెబుతున్నాయి. త్వరలోనే సినిమా విడుదల డేట్‌ని కూడా ప్రకటిస్తారట. మారుతి దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే.ఇదిలావుంటే.. 'ది రాజాసాబ్' డబ్బింగ్ పూర్తి చేసిన వెంటనే హను రాఘవపూడి 'ఫౌజీ' సెట్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నారు ప్రభాస్. 45రోజులపాటు జరిగే ఈ భారీ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తారట. దీంతో చాలావరకూ ఈ సినిమా షూటింగ్ పూర్తవుతుందని తెలుస్తున్నది. ఇమాన్వి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీమూవీమేకర్స్ నిర్మిస్తున్న విషయం తెలిసిందే.